News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 04 | సంచిక :344 | ఖమ్మం | శనివారం జనవరి 24, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## సిరిసిల్ల కేంద్రంగా కేటీఆర్ అక్రమంగా ఫోన్లు ట్యాపింగ్ చేయించారు



- సిట్ విచారణ సీరియల్‌లా సాగుతోందని ఎద్దేవా
- సిట్ విచారణ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం నాటకాలాడుతోందని ఆగ్రహం
- కేసీఆర్ దారుణాలతో కొన్ని కుటుంబాలు నిండా మునిగాయని విమర్శ
- కేసీఆర్ కుటుంబాన్ని అరెస్టు చేసే ధైర్యం లేదని వ్యాఖ్య

సిరిసిల్లను కేంద్రంగా చేసుకొని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అక్రమంగా ఫోన్లను ట్యాపింగ్ చేయించారని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణ సీరియల్ మాదిరిగా సాగుతోందని ఎద్దేవా చేశారు. కరీంనగర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ,

- మిగతా 2లో...



# వన్ టు వన్!

**ముగిసిన కేటీఆర్ విచారణ..**
**7 గంటల పాటు ప్రశ్నలతో ఉక్కిరి బిక్కిరి..!**


**రాధాకిషన్ రావుతో కలిపి..**
**7 గంటల పాటు కేటీఆర్ విచారణ**

- కేటీఆర్ వాంగ్మూలం రికార్డు చేసిన సిట్ అధికారులు
- ఫోన్ ట్యాపింగ్ కేసులో ఏ3గా ఉన్న మాజీ డీసీపీతో కలిపి విచారణ
- సుదీర్ఘంగా కొనసాగిన విచారణ

## సిట్ విచారణలో ఏమి లేదు..
### అడిగిన ప్రశ్నలే మళ్లీ మళ్లీ అడిగిర్రు: కేటీఆర్

హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణకు పూర్తిగా సహకరించానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. ఈ కేసులో బీఆర్ఎస్ పార్టీ నేతల వ్యక్తిత్వ హననానికి బాధ్యులెవరని వారిని అడిగానని.. అయితే..





కశ్మీర్‌ను ముంచెత్తుతున్న

# హిమపాతం

**జమ్మూలో రవాణా సర్వీసులకు అంతరాయం**

జమ్మూ: జమ్మూ-కశ్మీర్‌లో భారీగా మంచు కురుస్తోంది. గురువారం సాయంత్రం నుంచి విపరీతంగా మంచు కురుస్తుండడంతో పలు ప్రాంతాలు శ్వేతవర్ణంలోకి మారాయి. ప్రతికూల వాతావరణం కారణంగా, పలు రోడ్లను మూసేశారు. కీలక ప్రాంతాల్లో రైల్వే సేవలను రద్దు చేశారు. ఇక్కడ కురుస్తోన్న మోస్తరు వర్షాలు విమాన సేవలకూ అంతరాయం కలిగించాయి. శ్రీనగర్ విమానాశ్రయంలో కార్యకలాపాలన్నీ

- మిగతా 2లో...



డీఎంకే కౌంట్‌డౌన్

# మొదలైంది

- అక్రమార్కులు, మహిళల్ని వేధించిన వారికే ఆ పార్టీలో చోటు
- తమిళనాడు సంస్కృతికి వీళ్లే పెద్ద శత్రువులు
- వచ్చే ఎన్నికల్లో గెలుపుతో డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మారుస్తాం
- ఎన్డీయే సభలో ప్రధాని నరేంద్ర మోదీ

- మిగతా 2లో...



# ఇరాన్ దిశగా అమెరికా సేనలు

- భారీస్థాయిలో మోహరింపు
- కదులుతున్న యుద్ధ నౌకలు, ఫైటర్ జెట్లు
- ఏమీ జరగకూడదనే అనుకుంటున్నా: ట్రంప్

దుబాయ్: అమెరికా–ఇరాన్ మధ్య యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్నాయి. భారీస్థాయిలో అమెరికా సైన్యం ఇరాన్ దిశగా కదులుతోంది. ఈ విషయాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్వయంగా వెల్లడించారు. "ఇరాన్‌ను నిశితంగా గమనిస్తున్నాం. భారీ సంఖ్యలో మా యుద్ధనౌకలు ఆ దేశం వైపు కదులుతున్నాయి. ఏమీ జరగకూడదనే అనుకుంటున్నా. వాటిని మేం ఉపయోగించకపోవచ్చు. ఏం జరుగుతోందో చూద్దాం" అని దావోస్ నుంచి అమెరికా వెళుతూ 'ఎయిర్‌ఫోర్స్ వన్' విమానంలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ మోహరింపుపై టెహ్రాన్ ఘాటుగా స్పందించింది. తమ వేలు ట్రిగ్గర్‌పైనే ఉందని పేర్కొంది. ఇరాన్‌లో కొంతకాలంగా

- మిగతా 2లో...

## ఈసారి దాడి చేస్తే తీవ్ర పర్యవసానాలు



దుబాయ్: అమెరికా సైనిక మోహరింపులను నిశితంగా పరిశీలిస్తున్నామని ఇరాన్ పేర్కొంది. తమ వేలు ట్రిగ్గర్‌పైనే ఉందని ఇరాన్ ఐఆర్‌జీసీ అధిపతి మహ్మద్ పక్పౌర్ హెచ్చరించారు. తప్పుడు అంచనాలతో తమపై దాడులు చేస్తే తీవ్ర పర్యవసానాలను అమెరికా, ఇజ్రాయెల్ ఎదుర్కోవాల్సి ఉంటుందని అన్నారు. తమ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ నుంచి ఆదేశాలు అందిన మరుక్షణమే తాము శత్రువులపై విరుచుకుపడతామని తేల్చి చెప్పారు. తన ఒత్తిడి కారణంగానే 800 మంది ఆందోళనకారులకు మరణశిక్షను

- మిగతా 2లో...

## మేడారం జాతరకు కేంద్ర ప్రభుత్వం
# రూ.3.70 కోట్లు విడుదల

- నిధులు విడుదల చేసిన పర్యాటక మంత్రిత్వ శాఖ, గిరిజన మంత్రిత్వ శాఖలు
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చొరవతో నిధులు విడుదల
- గతంలో రూ.80 కోట్లతో పర్యాటకులకు మౌలిక సదుపాయాలు




వివరాలు 2లో..

## ఫోన్ ట్యాపింగ్ నేరం కాదు..
# చట్టబద్ధమే

**ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు**

- ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే ఈ కేసు అని ఆరోపణ
- గతంలో ట్యాపింగ్‌ను సమర్థించిన రేవంత్ రెడ్డిని ఎందుకు విచారించడం లేదని ప్రశ్న
- విచారణ పేరుతో వేధిస్తే అధికారులను వదిలిపెట్టబోమని హరీశ్ రావు హెచ్చరిక



వివరాలు 2లో..



## ముందు బీఆర్ఎస్ దీపం ఆరిపోకుండా చూసుకోండి

- కేటీఆర్ వ్యాఖ్యలపై మహేశ్ గౌడ్ ఫైర్
- ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కేటీఆర్ ఆత్మపరిశీలన చేసుకోవాలని వ్యాఖ్య
- కవితను చెల్లెలుగా గౌరవిస్తానన్న పీసీసీ చీఫ్

ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేస్తున్న విమర్శలపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఘాటుగా స్పందించారు. మీడియాతో చిట్‌చాట్‌లో మాట్లాడిన ఆయన... వ్యక్తిగత హననం

- మిగతా 2లో...

# ముగిసిన కేటీఆర్ సిట్ విచారణ

హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విచారణ ముగిసింది. శుక్రవారం (జనవరి 23) ఉదయం 11 గంటల నుంచి దాదాపు 7 గంటల పాటు జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో సిట్ అధికారులు ఆయనను ప్రశ్నించారు. 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ పార్టీకి వచ్చిన విరాళాలు, ఎలక్టోరల్ బాండ్లు.. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కొందరు వ్యాపారవేత్తలు, రాజకీయ నేతల ఫోన్ల ట్యాపింగ్‌కు సంబంధించి కేటీఆర్‌పై అధికారులు ప్రశ్నల వర్షం కురిపించినట్లు తెలిసింది. అలాగే ఈ కేసులో నిందితుడు, టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్ రావు, కేటీఆర్‌ను కలిపి గంట పాటు ఇన్వెస్టిగేట్ చేసినట్లు సమాచారం.

సిట్ విచారణ అనంతరం కేటీఆర్ నేరుగా తెలంగాణ భవన్‌కు వెళ్లారు. అక్కడ ఆయన మీడియాతో మాట్లాడనున్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ అగ్రనేతలు హరీష్ రావు, కేటీఆర్ విచారణ ముగియడంతో ఇక నెక్స్ట్ వంతు పెద్దాయనదే (కేసీఆర్) అని పొలిటికల్ సర్కిల్స్‌లో జోరుగా ప్రచారం జరుగుతోంది. తెలంగాణ పాలిటిక్స్‌లో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌కు 2026, జనవరి 22 సిట్ నోటీసులు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ మేరకు జూబ్లీహిల్స్ నందినగర్‌లోని కేటీఆర్ నివాసానికి వెళ్లి అధికారులు నోటీసులు అందజేశారు. 2026, జనవరి 23వ తేదీ ఉదయం 11 గంటలకు జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. ఈ క్రమంలోనే ఇవాళ కేటీఆర్ సిట్ విచారణకు హాజరయ్యారు.

# డీఎంకే కౌంట్‌డౌన్ మొదలైంది

'తమిళనాడులో కీలక నేతలంతా ఎన్డీయేకు మద్దతుగా ఉన్నారు. డీఎంకే అవినీతి నుంచి రాష్ట్రాన్ని విముక్తి చేయడానికి వారంతా గట్టి సంకల్పం తీసుకున్నారు. ఇక డీఎంకే ప్రభుత్వానికి కౌంట్‌డౌన్ మొదలైంది' అని ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు. చెన్నై సమీపంలోని మధురాంతకంలో శుక్రవారం ఏర్పాటుచేసిన ఎన్డీయే బహిరంగ సభలో ప్రధాని ప్రసంగించారు. భారీగా తరలివచ్చిన పార్టీ శ్రేణుల సమక్షంలో డీఎంకే ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ఈ సభ నుంచి తాను తమిళనాడులో ఎన్నికల ప్రచారాన్ని మొదలుపెట్టినట్లు ప్రకటించారు. డీఎంకేకు ఇక్కడి ప్రజలు రెండుసార్లు అధికారమిచ్చినా ప్రజల విశ్వాసాన్ని తుంచేశారని, హామీలు ఎక్కువ.. పని తక్కువ అన్నట్లుగా వారి పాలన సాగుతోందని విమర్శించారు. అవినీతి(కరప్షన్), మాఫియా, నేరాల (క్రైం)ను పెంచుతూ.. 'సీఎంసీ' సర్కారుగా మారిందని వ్యాఖ్యానించారు. అటు డీఎంకేను, ఇటు సీఎంసీ చర్యలను రెండింటినీ తీసి పడేసేందుకు ప్రజలు నిర్ణయం తీసుకున్నారని, వచ్చే ఎన్నికల్లో గెలిచేది డబుల్ ఇంజిన్ సర్కారేనని మోదీ జోస్యం చెప్పారు.

**కోర్టు పరువునూ తీశారు**

మదురై జిల్లా తిరుప్పరంకుండ్రం దీపం వివాదంపై మోదీ మాట్లాడుతూ.. 'కొద్దిరోజుల క్రితం భగవాన్ మురుగన్ దీపంపై వివాదం తలెత్తింది. భక్తుల హక్కుల రక్షణ కోసం మా నేతలు అండగా ఉన్నారు. డీఎంకే, మిత్రపక్షాలు మాత్రం ఓటు బ్యాంకు కోసం కోర్టునూ వదలకుండా పరువు తీశాయి. తమిళనాడు సంస్కృతికి పెద్ద శత్రువులు ఎవరైనా ఉన్నారంటే అది డీఎంకే నేతలే' అని ఆరోపించారు.

**జయలలిత నేరాల్ని తగ్గిస్తే.. వీరు వేధిస్తున్నారు**

డీఎంకే ప్రభుత్వానికి ప్రజాస్వామ్యం, బాధ్యత రెండూ లేవని, అది కుటుంబ బానిస ప్రభుత్వంగా మారిందని ప్రధాని విమర్శించారు. 'డీఎంకేలో ఓ వ్యక్తి నాయకుడిగా ఎదగాలంటే అతనికి అవినీతి,

మహిళలను వేధించడం, సంస్కృతిని అపహాస్యం చేసే అర్హతలు ఉండాలి. అది వారి పార్టీకి అవసరమేమో కానీ, తమిళనాడు రాష్ట్రానికి మంచిది కాదు' అని వ్యాఖ్యానించారు. 'మాజీ ముఖ్యమంత్రి జయలలిత రాష్ట్రంలో నేరాల్ని తగ్గించగా, ఇప్పుడు అరాచకాలు పెచ్చరిల్లుతున్నాయి. రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయింది' అని ప్రధాని పేర్కొన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ నేరం కాదు.. చట్టబద్ధమే

తెలంగాణ రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్న ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చేసిన వ్యాఖ్యలు కొత్త చర్చకు దారితీశాయి. ఈ కేసులో భాగంగా బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ సిట్ విచారణకు హాజరైన నేపథ్యంలో ప్రవీణ్ కుమార్ స్పందిస్తూ.. ఫోన్ ట్యాపింగ్ అనేది నేరం కాదని, అది దేశ రక్షణ కోసం చేపట్టే చట్టబద్ధమైన ప్రక్రియ అని పేర్కొనడం కలకలం రేపుతోంది. ఇవాళ మీడియాతో మాట్లాడిన ఆయన, ఈ అంశంపై తన అభిప్రాయాలను స్పష్టంగా వెల్లడించారు. "దేశ రక్షణ, ప్రజల భద్రత దృష్ట్యా పోలీసులు రహస్యంగా ఫోన్లను ట్యాప్ చేస్తారు. ఇది స్వాతంత్ర్యం రాకముందు నుంచే అమల్లో ఉన్న చట్టబద్ధమైన ప్రక్రియ. దేశ భద్రత కోసం ట్యాపింగ్ చేయవచ్చని గతంలో ప్రధానిగా ఉన్న మన్మోహన్ సింగ్ కూడా చెప్పారు" అని ప్రవీణ్ కుమార్ గుర్తుచేశారు.

గతంలో ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి సైతం ట్యాపింగ్ తప్పు కాదని వ్యాఖ్యానించారని, మరి ఇప్పుడు ఆయనను ఎందుకు విచారించడం లేదని ఆయన సూటిగా ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఈ కేసును వాడుకుంటోందని ఆయన ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతిపక్ష నేతలు, వ్యాపారవేత్తలు, ప్రముఖుల ఫోన్లను అక్రమంగా ట్యాప్ చేశారనే ఆరోపణలపై ప్రస్తుత ప్రభుత్వం ప్రత్యేక విచారణ బృందాన్ని (సిట్) ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో ఇప్పటికే పలువురు ఉన్నత పోలీస్ అధికారులను అరెస్ట్ చేశారు. కీలకమైన డేటాను ధ్వంసం చేయడం, ప్రైవేట్ వ్యక్తుల సంభాషణలను నిబంధనలకు విరుద్ధంగా వినడం వంటి అంశాలపై సిట్ అధికారులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. మరోవైపు ఈ కేసు విచారణను బీఆర్ఎస్

తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఇది పూర్తిగా రాజకీయ ప్రేరేపితమైన కేసు అని, తమ పార్టీ నేతలను లక్ష్యంగా చేసుకుని వేధిస్తున్నారని మాజీ మంత్రి హరీశ్ రావు ఆరోపించారు. విచారణ పేరుతో తమను ఇబ్బందులకు గురిచేసే అధికారులను భవిష్యత్తులో వదిలిపెట్టే ప్రసక్తే లేదని, వారు ఎక్కడున్నా పట్టుకొస్తామని ఆయన హెచ్చరించారు. మొత్తం మీద, సిట్ విచారణ వేగవంతం కావడం, బీఆర్ఎస్ నేతల నుంచి తీవ్ర ప్రతిఘటన ఎదురవుతుండటంతో తెలంగాణ రాజకీయాలు మరింత వేడెక్కాయి.

# సిరిసిల్ల కేంద్రంగా కేటీఆర్ అక్రమంగా ఫోన్లు ట్యాపింగ్ చేయించారు

- మొదటి పేజి తరువాయి

సిట్ విచారణ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం నాటకాలు ఆడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేటీఆర్ చేసిన దారుణాల వల్ల కొన్ని కుటుంబాలు నిండా మునిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎలాంటి అరెస్టులు జరగవని అన్నారు. అవినీతి, అక్రమ కేసుల్లో కేసీఆర్ కుటుంబాన్ని అరెస్టు చేసే ధైర్యం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి లేదని విమర్శించారు. దేశ భద్రత కోసం కూడా ఫోన్ ట్యాపింగ్ జరుగుతుంటుందని, దానికి తెలంగాణలో జరిగిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారానికి ఏమాత్రం సంబంధం లేదని అన్నారు. మావోయిస్టుల పేరుతో హీరోయిన్లు, వ్యాపారులు, రాజకీయ నేతలు, జడ్జిల ఫోన్లను ట్యాప్ చేశారని ఆరోపించారు. ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)లో మంచి అధికారులు ఉన్నారని పేర్కొన్నారు. కానీ వారికి ఈ ప్రభుత్వంలో స్వేచ్ఛగా విచారణ జరిపే అవకాశం లేకుండా పోయిందని విమర్శించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఒక్క రాజకీయ నాయకుడినైనా అరెస్టు చేశారా అని ప్రశ్నించారు. తమ ప్రభుత్వం అధికారంలో ఉండి ఉంటే కేసీఆర్ కుటుంబ సభ్యులపై చర్యలు తీసుకునే వాళ్లమని అన్నారు. తప్పు చేసిన నేతలు, అధికారులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

# ముందు బీఆర్ఎస్ దీపం ఆరిపోకుండా చూసుకోండి

- మొదటి పేజి తరువాయి

జరుగుతోందని కేటీఆర్ అనడం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు. రాజ్యాంగ పరిధిలోనే విచారణ సాగుతోందని స్పష్టం చేశారు. రాజకీయ కక్ష సాధింపు ధోరణి ఉంటే అధికారంలోకి రాగానే చర్యలు ఉండేవని వ్యాఖ్యానించారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కేటీఆర్ ముందు ఆత్మపరిశీలన చేసుకోవాలని హితవు పలికారు. ఇద్దరి మధ్య సంభాషణ వినడం వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగించడమేనని అన్నారు. కేటీఆర్ వ్యాఖ్యలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉన్నాయని కీలక వ్యాఖ్యలు చేశారు.

కేసీఆర్ కుటుంబం అలీబాబా-420 దొంగల మాదిరిగా దోపిడీకి పాల్పడిందని మహేశ్ గౌడ్ తీవ్ర విమర్శలు గుప్పించారు. బీఆర్ఎస్ స్టువర్ట్‌పురం దొంగల బ్యాచ్‌లా మారిందన్నారు. ఆరనీకుమా ఈ కార్తీకదీపం అనే ముందు, మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ దీపం ఆరిపోకుండా చూసుకోవాలని సెటైర్లు వేశారు. ఫోన్ ట్యాపింగ్‌పై కేటీఆర్ మాట్లాడటం పూర్తిగా హాస్యాస్పదమన్నారు. తోడబుట్టిన చెల్లెలు కవిత ఫోన్ ట్యాప్ చేశారని గగ్గోలు పెడుతుంటే ఇప్పటివరకు సరైన సమాధానం చెప్పలేదని గుర్తు చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసు చాలా తీవ్రమైనదని, దీనిని ఉద్యమ కేసులతో పోల్చడం సరికాదని స్పష్టం చేశారు. అధికారులకు కూడా పరిమితులు ఉంటాయని అన్నారు.

కాళేశ్వరం అవినీతిపై కేసీఆర్ కుటుంబంపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని బండి సంజయ్‌ను తాను నేరుగా ప్రశ్నిస్తున్నానని చెప్పారు. అలాగే బీజేపీ నేతలపై ఉన్న ఈడీ కేసులు ఎందుకు పెండింగ్‌లో ఉన్నాయో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మహేశ్ గౌడ్ కీలక ప్రశ్న లేవనెత్తారు. దేశ భద్రతకు ముప్పుగా మారే శక్తులపై మాత్రమే ఫోన్ ట్యాపింగ్ జరుగుతుందని, అలాంటప్పుడు సినిమా వాళ్ల ఫోన్లు ట్యాప్ చేయాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. సినీ తారల ఫోన్లు ట్యాప్ చేయడం వెనుక ఉద్దేశం ఏంటని నిలదీశారు. నక్సలైట్లతో లావాదేవీలు జరుగుతున్నాయన్న అనుమానంతో తన ఫోన్‌ను కూడా ట్యాప్ చేశారని తెలిపారు. కల్వకుంట్ల కవితను తాను ఎప్పుడూ చెల్లెలుగానే గౌరవిస్తానని, ఆమె ఇప్పటికైనా నిజాలు మాట్లాడుతున్నందుకు స్వాగతిస్తున్నామని చెప్పారు. కేసీఆర్ కుటుంబంలో తగాదాలకు అసలు కారణం వాటాల పంపకంలో తేడాలేనని సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ పాలనలో కేవలం మూడు నెలల్లోనే 547 ఫోన్లు ట్యాప్ అయ్యాయని ఆరోపించారు. తన మిత్రుడి ఫోన్ కూడా ట్యాప్ అయ్యిందని తెలిపారు.

## మేడారం జాతరకు కేంద్ర ప్రభుత్వం రూ.3.70 కోట్లు విడుదల

మేడారం జాతర నేపథ్యంలో కేంద్రం ప్రభుత్వం శుభవార్తను వెల్లడించింది. సమ్మక్క, సారలమ్మ జాతర నిర్వహణ కోసం నిధులను విడుదల చేసింది. కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ, గిరిజన మంత్రిత్వ శాఖలు సంయుక్తంగా రూ.3.70 కోట్లను విడుదల చేశాయి. కేంద్ర మంత్రి, సికింద్రాబాద్ ఎంపీ కిషన్ రెడ్డి చొరవతో ఈ నిధులు విడుదలయ్యాయి. మేడారం పరిసర ప్రాంతాల్లో పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు గిరిజన సర్క్యూట్ పేరుతో గతంలో రూ.80 కోట్లతో పర్యాటకులకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించింది. అంతేకాకుండా రామప్ప దేవాలయం అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం రూ.140 కోట్లు ఖర్చు చేస్తోంది.

## ఈసారి దాడి చేస్తే తీవ్ర పర్యవసానాలు

- మొదటి పేజి తరువాయి

తాము నిలిపివేశామని ట్రంప్ చెబుతున్న మాటల్లో వాస్తవం లేదని ఇరాన్ పేర్కొంది. "నిరాధారమైన వాదనిది. మా న్యాయవ్యవస్థ అలాంటి నిర్ణయం తీసుకోలేదు" అని ఇరాన్ ప్రధాన న్యాయాధికారి మహమ్మద్ మొవహెది పేర్కొన్నారు.

## ఇరాన్ దిశగా అమెరికా సేనలు

- మొదటి పేజి తరువాయి

ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీవ్రస్థాయిలో ఆందోళనలు జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా చెలరేగిన ఘర్షణల్లో 5,002 మంది మరణించారు. ఆందోళనకారులకు మద్దతుగా ట్రంప్ నిలిచారు. వారికి హాని కలిగిస్తే అమెరికా రంగంలోకి దిగుతుందని పలుమార్లు హెచ్చరించారు. అయితే ఆందోళనకారులకు మరణశిక్ష విధించబోమని ఇరాన్ నుంచి హామీ లభించిందని, ఆ దేశంపై సైనిక చర్య తీసుకోబోమని గత వారం ట్రంప్ పేర్కొన్నారు. దీంతో యుద్ధం తప్పిందని అంతా భావించారు. ఇప్పుడు అమెరికా యుద్ధనౌకలు, ఫైటర్ జెట్లు, క్షిపణి వ్యవస్థలు, గగనతల రక్షణ వ్యవస్థలు ఇరాన్ వైపు కదులుతుండటంతో భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. పశ్చిమాసియాలోని తమ సైనిక స్థావరాల రక్షణకే ఈ సేనలను మోహరిస్తున్నామని అమెరికా అధికారి ఒకరు వివరణ ఇచ్చారు. యుద్ధ విమానాలతో కూడిన యూఎస్ఎస్ అబ్రహం లింకన్ విమాన వాహక నౌక, పలు గైడెడ్ మిస్సైల్ డెస్ట్రాయర్లు త్వరలోనే పశ్చిమాసియా ప్రాంతానికి చేరుకుంటాయని పేర్కొన్నారు.

## కశ్మీర్‌ను ముంచెత్తుతున్న హిమపాతం

- మొదటి పేజి తరువాయి

రద్దయినందున విమాన రాకపోకలను నిలిపివేసినట్లు అధికారులు శుక్రవారం తెలిపారు. దట్టంగా మంచు కురుస్తోన్న పూంచ్, ఉదంపూర్ జిల్లాల్లో చిక్కుకుపోయిన 100 మందిని రెస్క్యూ సిబ్బంది రక్షించారు. కొన్ని ప్రాంతాల్లో మంచు రెండు అడుగుల మేర పేరుకుపోవడం ఇక్కడి పరిస్థితులకు అద్దం పడుతోంది. జమ్మూలోని మాతా వైష్ణో దేవి ఆలయంలోనూ మంచు కురవడంతో కొన్నిగంటలపాటు యాత్రను నిలిపివేశారు. విపరీతంగా కురుస్తోన్న హిమపాతం వల్ల జమ్మూ-శ్రీనగర్ జాతీయరహదారిపై ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడిందని, వేల వాహనాలు నిలిచిపోయాయని అధికారులు తెలిపారు. మొఘల్ రోడ్డు, శ్రీనగర్-లేహ్ జాతీయ రహదారి, సింతాన్ రోడ్లనూ మూసివేసినట్లు పేర్కొన్నారు. మరోవైపు, అవలాంచ్(మంచు ఉప్పెన) ఏర్పడే ప్రమాదమున్న ఆరు జిల్లాలకు అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. స్థానిక ప్రజలు, పర్యాటకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## అరాచకం... బంగ్లాదేశ్‌లోని పరిస్థితిపై షేక్ హసీనా తీవ్ర ఆందోళన

### దేశంలో పరిస్థితులు అత్యంత దారుణంగా మారాయన్న షేక్ హసీనా

### ఒకప్పుడు శాంతియుత బంగ్లాదేశ్, ఇప్పుడు హింస, భయం, విధ్వంసాన్ని ఎదుర్కొంటోందని వ్యాఖ్య

### హింసాత్మక పాలనకు ముగింపు పలకడానికి పోరాటం చేయాలని పిలుపు

బంగ్లాదేశ్ తాత్కాలిక పాలకుడు మహ్మద్ యూనస్ దేశాన్ని అరాచకంలోకి నెట్టివేస్తున్నారని ఆ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనా ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కడ ప్రజాస్వామ్యం ఇప్పుడు రక్తంతో తడిసి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం దేశం చీకటి రోజుల్లో ఉందని ఆమె అన్నారు. బంగ్లాదేశ్‌లో పరిస్థితులు అత్యంత దారుణంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకప్పుడు శాంతియుత దేశంగా ఉన్న బంగ్లాదేశ్ ఇప్పుడు తీవ్రమైన హింస, భయం, విధ్వంసాన్ని ఎదుర్కొంటోందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. బంగ్లాదేశ్‌లో ఏడాదిన్నర క్రితం జరిగిన కుట్ర తర్వాత దేశం భయాందోళనలకు గురైందని అన్నారు. ఎక్కడ చూసినా అణిచివేత ఉందని, స్వేచ్ఛ కనుమరుగైందని ఆమె మండిపడ్డారు. సంస్థలు బలహీనపడగా, మతతత్వ శక్తులు రెచ్చిపోతున్నాయని విమర్శించారు. మహిళలపై హింస, లైంగిక వేధింపులు విపరీతంగా పెరిగాయని ఆమె ఆరోపించారు. బంగ్లాదేశ్ ఇప్పుడు రక్తంతో తడిసిన ప్రాంతంగా మారిందని వాపోయారు. సంక్షోభ సమయంలో రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని, ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించడానికి, హింసాత్మక పాలనకు ముగింపు పలకడానికి పోరాటం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. దక్షిణాసియా ఫారెన్ కరస్పాండెట్స్ క్లబ్ ఢిల్లీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె ఈ మేరకు ఆడియో సందేశం ఇచ్చారు.

# భద్రతా ఏర్పాట్లు లేని ట్రాన్స్ఫార్మర్

- అనూహ్య ఘటన జరిగితే ఎవరి బాధ్యత?
- విద్యార్థుల ప్రాణాలకు ముప్పు పట్టించుకోని అధికారులు
- ఏన్కూర్ ప్రభుత్వ బాలుర గురుకుల పాఠశాలలో ప్రమాదకర స్థితిలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్



**సికే న్యూస్ ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఏన్కూరు జనవరి 23** 2026:ఏన్కూర్ మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ బాలుర గురుకుల పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ తీవ్ర ప్రమాదకర స్థితిలో ఉండటం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వందలాది మంది విద్యార్థులు నివసిస్తూ విద్యనభ్యసిస్తున్న ఈ గురుకుల పాఠశాలలో కనీస భద్రతా చర్యలు కూడా చేపట్టకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారిందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.పాఠశాల ఆవరణలో ఉన్న ట్రాన్స్ఫార్మర్‌కు చుట్టూ రక్షణ గోడలు లేకపోవడం, హెచ్చరిక సూచిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడం వల్ల ఏ క్షణమైనా ప్రమాదం సంభవించే అవకాశం ఉందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో విద్యుత్ లీకేజీలు, షార్ట్ సర్క్యూట్‌లు జరిగే ప్రమాదం ఎక్కువగా ఉండటంతో విద్యార్థుల ప్రాణాలకు తీవ్ర ముప్పు ఏర్పడే పరిస్థితి ఉందని వారు పేర్కొంటున్నారు.

గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు తరచూ ట్రాన్స్ఫార్మర్ సమీపంలో తిరుగుతున్నారని, ఆటల సమయంలో అనుకోకుండా అక్కడికి వెళ్లే ప్రమాదం ఉందని ఉపాధ్యాయులు కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయం గురించి పలుమార్లు సంబంధిత అధికారులకు సమాచారం ఇచ్చినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.విద్యార్థుల భద్రతపై పూర్తిస్థాయిలో బాధ్యత వహించాల్సిన విద్యాశాఖ,విద్యుత్ శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం శోచనీయమని పలువురు అభిప్రాయపడుతున్నారు. తక్షణమే ట్రాన్స్ఫార్మర్ చుట్టూ రక్షణ గోడలు నిర్మించడం, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం, విద్యుత్ భద్రతా ప్రమాణాల ప్రకారం తనిఖీలు నిర్వహించడం వంటి చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి ప్రమాదాన్ని నివారించే తక్షణ చర్యలు తీసుకోవాలని, లేకపోతే ఏదైనా అనూహ్య ఘటన జరిగితే దానికి పూర్తి బాధ్యత అధికారులదేనని విద్యార్థుల తల్లిదండ్రులు హెచ్చరిస్తున్నారు.


## పౌరులుగా మన బాధ్యతలను తప్పకుండా నిర్వర్తించాలి.....

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- నా భారత దేశం - నా ఓటు అనే థీమ్ తో ఓటర్ దినోత్సవం
- జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రతి ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేస్తామని ఓటర్ల ప్రతిజ్ఞ




**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జనవరి -24:**పౌరులుగా మన బాధ్యతలను తప్పకుండా నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జనవరి 25న జాతీయ ఓటరు దినోత్సవ వేడుకలు నిర్వహిస్తామని, ప్రస్తుత సంవత్సర ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు జనవరి 23న అధికారులతో ఓటర్ ప్రతిజ్ఞ చేయిస్తున్నట్లు తెలిపారు. మన దేశంలో కులం, మతం, ప్రాంతం, వర్గం, భాష, పేదరికం, ధనికులు అనే అంతరం లేకుండా అందరికీ సమానంగా ఓటు హక్కును కల్పించడం జరిగిందని అన్నారు. ఎన్నికల ప్రక్రియలో ప్రతి ఒక్కరిని ముఖ్యంగా యువతను భాగస్వామ్యం చేసే దిశగా ప్రతి ఒక్కరు నిస్వార్థంగా స్వేచ్ఛతో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అవగాహన కల్పించేందుకు ఈ జాతీయ ఓటరు దినోత్సవాన్ని వినియోగిస్తామని అన్నారు. ప్రస్తుత సంవత్సరం నా భారతదేశం నా ఓటు అనే థీమ్ తో జాతీయ ఓటర్ దినోత్సవం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.ప్రజాస్వామ్యంలో బాధ్యత గల పౌరులుగా దేశ అభ్యున్నతిలో మన భాగస్వామ్యం ఉండాలని అన్నారు. ఎన్నికల సమయంలో మన ఓటు వేయడంతో పాటు మనకు తెలిసిన అందరిని ఓటు వేసేందుకు ప్రోత్సహించాలని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చూడాలని అన్నారు. ఓటర్ జాబితాలో మన కుటుంబ సభ్యుల పేర్లు ఉన్నాయో లేదో చెక్ చేసుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కలెక్టర్ తెలిపారు. గతంలో జనవరి 1 కట్ ఆఫ్ తేదీ క్రింద ఓటరు జాబితా సవరణ జరిగేదని, నేడు ఎన్నికల కమీషన్ ప్రతి మూడు నెలలకు ఒకసారి ఓటరు జాబితా సవరణ అయ్యే విధంగా మార్పు తీసుకుని వచ్చిందని చెప్పారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఉద్యోగులతో కలిసి ఓటర్ ల ప్రతిజ్ఞ చేయించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వీధి కుక్కల దాడిలో మేకలు మృతి



**జనవరి 23 (సీ కే న్యూస్) చేగుంట :**కుక్కల దాడిలో మేకలు మృతిచెందిన ఘటన, చేగుంట మండలం చందాయిపేట్ గ్రామ పంచాయతీ గ్రామంలో వీధి కుక్కల దాడిలో 10, గొర్రెలు మరణించాయి, గొర్రెల కాపరి, రైతు శాలిపేట ఈశ్వర్ తమ ఇంటి పక్కన దొడ్డిని ఏర్పాటు చేసుకొని తన గొర్రెలను పెంచుకునే వాడు, శుక్రవారం ఉదయం వీధికుక్కలు గొర్రెల మందపై దాడికి తెగబడ్డాయి, దీంతో 10 గొర్రెలు అక్కడికక్కడే మరణించాయి, దీంతో తనకు సుమారు లక్ష నష్టం వాటిల్లినట్టు బాధితుడు ఈశ్వర్ వాపోయాడు.

# 25 న ఖమ్మంలో ఉమెన్ క్రికెట్ టోర్నమెంట్.



- 8 రాష్ట్రాల నుంచి హాజరుకానున్న సీనియర్ మహిళ క్రికెటర్లు..
- ఈనెల 25 న ఖమ్మంలో సీనియర్ ఉమెన్ టి 20 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం.
- ఖమ్మంలో క్రికెట్ క్రీడాభిమానులను అలరించనున్న ఇందిరాగాంధీ ఐదవ సీనియర్ ఉమెన్ టి20 క్రికెట్ నేషనల్ ఛాంపియన్షిప్ ఆఫ్ ఇండియా 2026 టోర్నమెంట్..

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం జనవరి 24:**జాతీయస్థాయి మహిళ క్రికెట్ పోటీల నిర్వహణ ఖమ్మం జిల్లాలో నిర్వహించుకోవడం తెలంగాణ సంప్రదాయంగా పరిడవిల్లుతోందని

ఈనెల 25వ తేదీన ఖమ్మం జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్ అండ్ బి జి ఎన్ ఆర్ ప్రభుత్వ కళాశాల మైదానంలో ఏడు రోజులపాటు జాతీయస్థాయి ఇందిరాగాంధీ 5వ సీనియర్ ఉమెన్ టి-20క్రికెట్ నేషనల్ ఛాంపియన్షిప్ ఆఫ్ ఇండియా 2026 టోర్నమెంట్ లో సీనియర్ మహిళా క్రీడా మణులు 08 రాష్ట్రాల నుంచి హాజరు కాబోతున్నారని, ఐ.ఎన్ టీ యూ సి ఖమ్మం జిల్లా అధ్యక్షులు కొత్తా సీతారాములు, ప్రముఖ టోర్నమెంట్ నిర్వాహకులు మహమ్మద్ మతిన్, ఆల్ ఇండియా ఉమెన్ టి 20 క్రికెట్ అసోసియేషన్ (ఏ డబ్ల్యు టి సి ఏ ) డైరెక్టర్ సందీప్ ఆర్య లు అన్నారు.

శుక్రవారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని స్థానిక సర్దార్ పటేల్ స్టేడియం క్రికెట్ నెట్ మైదాన ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు.

మహిళా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణ కోసం ఎస్ ఆర్ అండ్ బి జి ఎన్ ఆర్ మైదానం ఇప్పటికే ముస్తాబు అయిందని వారన్నారు.

ఇప్పటికే క్రీడా పోటీల నిర్వహణ కోసం పలువురు దాతలు ముందుకు రావడం శుభ సూచికం అని, వారికి త తరపున పేరు పేరున ధన్యవాదాలు తెలుపుతున్నామని చెప్పారు. ఖమ్మం క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగే ఇందిరాగాంధీ 5 వ సీనియర్ ఉమెన్ టి20 క్రికెట్ నేషనల్ ఛాంపియన్షిప్ ఆఫ్ ఇండియా 2026 టోర్నమెంట్ లో భాగంగా వీక్షకుల కోసం డి.ఎన్. బి. న్యూస్ ఆధ్వర్యంలో నాలుగు కెమెరాలతో ప్రత్యక్ష ప్రసారాలు ఉండబోతున్నాయన్నారు.

ఈ టోర్నమెంట్లో 8 రాష్ట్రాల నుంచి సీనియర్ మహిళ క్రీడామణులు పాల్గొన నున్నారని చెప్పారు. , ఢిల్లీ, ఉత్తర్ఖండ్, ఉత్తర ప్రదేశ్, మహారాష్ట్ర, విదర్భ, తమిళనాడు, తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, రాష్ట్రాల సీనియర్ మహిళా క్రీడామణులు హాజరుకానున్నారన్నారు. అనంతరం డాక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. ఖమ్మం నగరం లో జాతీయ స్థాయి మహిళా క్రికెట్ టోర్నమెంట్ జరగడం రాష్ట్ర నికి గర్వ కారణం అన్నారు మహిళా లు అన్ని రంగాల్లో అభ్యున్నతి సాదించాలి అన్న రు. క్రికెట్ క్రీడా లో అపార అనుభవం కలిగిన మహమ్మద్ మతీన్ నేతృత్వంలో పలు జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడా పోటీల నిర్వహణలో చాకచక్యంగా క్రీడా పోటీలను విజయ పదంలో నడిపి, అపార అనుభవంతో ఈ క్రీడా పోటీలను మతీన్ జరుపనున్నారని పేర్కొన్నారు.

మహిళా క్రికెట్ టోర్నమెంట్ నేపథ్యంలో మహిళ ఎంపైర్లతోనే క్రికెట్ క్రీడా పోటీల నిర్వహణ ఉండబోతుందన్నారు. మహిళా క్రికెట్ టోర్నమెంట్ ద్వారా ఖమ్మంలో క్రికెట్ క్రీడాభిమానులను ఇందిరాగాంధీ 5 వ సీనియర్ ఉమెన్ టి20 క్రికెట్ నేషనల్ ఛాంపియన్షిప్ ఆఫ్ ఇండియా 2026 టోర్నమెంట్ అలరించబోతుందన్నారు. అనంతరం టోర్నమెంట్ బ్రోచర్ ను వారు ఆవిష్కరించారు.

ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ కో ఆప్షన్ సభ్యులు, మాజీ ఉర్దూగర్ షాది ఖానా చైర్మన్ షేక్. మజీద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ ఫరీద్ ఖాద్రి, సీనియర్ క్రీడాకారుడు ఖాజా, ఇందిరా ప్రజానాట్యమండలి తెలంగాణ రాష్ట్ర సెక్రటరీ సిరంశెట్టి వేణు, మహిళా సీనియర్ క్రీడాకారిణి సుభద్ర, పి శ్రీలక్ష్మి, ఆర్గనైజర్లు వీరేందర్, సిద్దు, నాగేశ్వరరావు, అఫిషియల్ అంపైర్స్ నైనా, ప్రియ, తదితరులు పాల్గొన్నారు.

# విద్య, వైద్య రంగాల అభివృద్ధికి ప్రభుత్వ ప్రాధాన్యత...

- మంత్రి తుమ్మల నాగేశ్వర రావు
- ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి
- నగరంలో ప్రజల జీవన ప్రమాణాలు పెరిగేలా పటిష్ట చర్యలు
- నిర్వాసితులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు
- త్వరలో మరో 2500 ఇందిరమ్మ ఇండ్లు నగరంలో మంజూరు
- ఖమ్మం 4వ డివిజన్ నందు నిర్మించిన బాలాజీ నగర్ అర్బన్ పి.హెచ్.సి. భవనాన్ని ప్రారంభించిన మంత్రి తుమ్మల



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జనవరి -24:**విద్య, వైద్య రంగాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత కల్పించిందని రాష్ట్ర వ్యవసాయ, చేనేత, జౌళి, సహకార, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. మంత్రి, శుక్రవారం ఖమ్మం 4వ డివిజన్ బాలాజీ నగర్ లో 2 కోట్ల 43 లక్షలతో నిర్మించిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర నూతన భవనాన్ని, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ రోగాలతో అనేక ఇబ్బందులతో ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేద, మధ్య తరగతి వర్గాల ప్రజలతో సిబ్బంది ప్రేమ ఆప్యాయతలతో ప్రవర్తించాలని, మన ప్రవర్తనతో రోగి సగం బాధ నయం అవుతుందని అన్నారు. ఆసుపత్రి పరిసరాలలో పచ్చని మొక్కలు పెంచాలని, ఆసుపత్రి ప్రాంగణాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. వైద్య శాఖకు ప్రభుత్వం కేటాయించిన నిధులతో పాటు అవసరమైన మేర కలెక్టర్, కమీషనర్ నుంచి నిధులు తీసుకొని ఆసుపత్రి చుట్టు పక్కల పరిశుభ్రత, పారిశుధ్యం పాటించాలని అన్నారు. ఆసుపత్రి అవసరాలకు అవసరమైతే ప్రజా ప్రతినిధులు, మంత్రుల నుంచి ప్రత్యేక అభివృద్ధి నిధులు కేటాయిస్తామని మంత్రి తెలిపారు. జిల్లాలో అందుబాటులో ఉన్న సిబ్బంది ప్రస్తుతం అర్బన్ హెల్త్ సెంటర్ నందు వైద్య సేవలు కోసం కేటాయించాలని, అవసరమైన నూతన పోస్టులు మంజూరు నిమిత్తం ప్రతిపాదనలు పంపితే సంబంధిత వాటిపై చర్చించి మంజూరు చేయిస్తానని

అన్నారు. మంచి విద్య, వైద్య అవకాశాలతో ఖమ్మం ప్రశాంత నగరంగా అభివృద్ధి చెందాలని , విద్య, వైద్య రంగాలను రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తుందని అన్నారు. 2 వేల 200 ఇందిరమ్మ ఇళ్లను ఖమ్మం నగరంలో అర్హులైన పేదలకు ఇచ్చామని త్వరలో మరో 2 వేల 500 ఇండ్లు మంజూరుకి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వానికి వీలైనంత వరకు పేద ప్రజల సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు కృషి చేస్తుందని అన్నారు. 13 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ ప్రభుత్వం నిరుపేదలకు రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా చేస్తుందని, పేదలకు ఉచితంగా 200 యూనిట్ల విద్యుత్ అందిస్తున్నామని అన్నారు. గతంలో తాన మంత్రిగా ఉన్నప్పుడు 6000 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేశానని, వాటిలో పెండింగ్ నిర్మాణాలను కూడా పూర్తి చేసి, రోడ్డు విస్తరణ, ఇతర అభివృద్ధి కార్యక్రమాలలో నిర్వాసితుల పేదలకు కేటాయించేలా చర్యలు చేపట్టామని అన్నారు. ఖమ్మంలోనే మార్కెట్ వద్ద రోడ్డుపై నివసిస్తున్న 28 పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించి రోడ్డు విస్తరణ చేశామని మంత్రి తెలిపారు. రోడ్డు విస్తరణలో ఎక్కడైనా భవనాలు కోల్పోతే వారికి పది రెట్లు పరిహారం అందిస్తామని అన్నారు. ప్రభుత్వ ఖాళీ స్థలాలలో గుడిసెలు వేద్దామని అధికారంలో ఉన్న నాయకులు ప్రయత్నించిన అధికారులు ఒప్పుకోవద్దని మంత్రి స్పష్టం చేసారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 2 కోట్ల 43 లక్షలతో నూతనంగా నిర్మించిన అర్బన్ హెల్త్ సెంటర్ ను నేడు మంత్రి చేతుల మీదుగా ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. డివిజన్ ప్రజలకే కాకుండా చుట్టు పక్కల ప్రజలకు నాణ్యమైన ప్రాథమిక వైద్య సేవలు ఉచితంగా అందిస్తామని అన్నారు. ప్రజలు ప్రతి చిన్న అవసరానికి ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి వెళ్లాల్సిన అవసరం లేదని, చిన్న, చిన్న జ్వరం కేసులు, రక్త పరీక్షలు వంటి సేవలు హెల్త్ సెంటర్ వద్ద తీసుకోవాలని కలెక్టర్ ప్రజలకు సూచించారు. స్థానిక జనాభా పరిధిలో గర్భిణులకు సంబంధించి 100 శాతం ఏ.ఎన్.సి. చెకప్ ఇక్కడి నుంచి జరగాలని కలెక్టర్ ఆశా కార్యకర్తలను ఆదేశించారు. ఏ.ఎన్.సి. చెక్ అప్ లతో పాటు ప్రసవాలు, కొత్తగా పుట్టిన శిశువులకు టీకాలు కూడా 100 శాతం ప్రభుత్వ ఆసుపత్రుల పరిధిలో జరిగేలా కృషి చేయాలని అన్నారు. వైద్య సిబ్బంది సకాలంలో విధులకు హాజరు కావాలని అన్నారు. మంత్రి సూచనలతో ప్రజల జీవన ప్రమాణాలు పెరిగేలా నగరాన్ని అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. నగరంలో అవసరమైన మేర నూతన అర్బన్ హెల్త్ సెంటర్ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. రామారావు, స్థానిక కార్పొరేటర్ డి. జ్యోతి రెడ్డి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు వజ్రాయుధం...




జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),జనవరి 23,** ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైన వజ్రాయుధమని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి అర్హత గల పౌరుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకుని తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఐ డి ఓ సి కార్యాలయ సమావేశ మందిరంలో 16వ జాతీయ ఓటర్ల దినోత్సవ సందర్భంగా ప్రభుత్వ ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కుకు ఎంతో విలువ ఉందని, ఆ విలువను ప్రతి ఓటరు తెలుసుకొని తమ అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. ఓటు హక్కుపై విస్తృత అవగాహన కల్పించడం ద్వారా సమర్థవంతమైన, బాధ్యతాయుతమైన పాలనను ఏర్పాటు చేసుకోవచ్చని అన్నారు. అధికారులు, యంత్రాంగం 18 సంవత్సరాలు నిండిన ప్రతి అర్హత గల యువత ఓటరుగా నమోదు చేసుకునేలా, అలాగే తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకునేలా ప్రజల్లో అవగాహన కల్పిస్తూ విస్తృత స్థాయిలో ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

ఓటర్లను ఎన్నికల ప్రక్రియలో విధిగా పాల్గొనేలా ప్రోత్సహించేందుకు ప్రతి సంవత్సరం జనవరి 25న దేశవ్యాప్తంగా జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఓటు హక్కు కోసం గతంలో ఎన్నో త్యాగాలు, పోరాటాలు జరిగాయని, ఆ విలువను గుర్తించి అర్హత గల ప్రతినిధులను ఎన్నుకోవాల్సిన బాధ్యత ప్రతి ఓటరిపై ఉందని అన్నారు.

ఈ సందర్భంగా అధికారులు, ఉద్యోగులతో కలిసి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ భారతదేశ పౌరులమైన మేము ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో మన దేశ ప్రజాస్వామ్య సాంప్రదాయాలను, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల నిర్వహణను పరిరక్షిస్తామని, మతం, జాతి, కులం, వర్గం, భాష లేదా ఎటువంటి ఒత్తిళ్లకు లోనుకాకుండా ప్రతి ఎన్నికలో నిర్భయంగా ఓటు వేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

ఈ కార్యక్రమంలో సిపిఓ సంజీవరావు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని స్వర్ణలత లేనినా, బీసీ సంక్షేమ శాఖ అధికారిని విజయలక్ష్మి, ఏ ఓ అనంత రామకృష్ణ ఎన్నికల సూపర్డెంట్ రంగ ప్రసాద్, అన్ని శాఖల జిల్లా అధికారులు, ఎన్నికల సిబ్బంది నవీన్, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సీ కె న్యూస్ తెలుగు దినపత్రిక 2026 క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఏఎస్ఐ లక్ష్మణరావు.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని పోలీస్ స్టేషన్ లో ఏఎస్ఐ లక్ష్మణరావు చేతుల మీదుగా శుక్రవారం సీ కె న్యూస్ తెలుగు దిన పత్రిక క్యాలెండర్ ను 2026 ఘనంగా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధి గా పనిచేస్తున్న సీ కె న్యూస్ తెలుగు దినపత్రిక ఇప్పటి సమాజానికి అవసరం అని, నిజాలను నిర్భయంగా వెలుగులోకి తెచ్చే వాస్తవ వార్త లను ప్రజల ముంగిట ఉంచుతుందని సమాజానికి దారి చూపే బాధ్యతను ఈ పత్రిక యాజమాన్యం సమర్థ వంతంగా నిర్వహిస్తొందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చింతకాని సీ కె న్యూస్ తెలుగు దినపత్రిక విలేకరి గుడిది పిచ్చయ్య , ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జొన్నలగడ్డ మల్లేశ్వరి , మనం న్యూస్ రిపోర్టర్ సీనియర్ జర్నలిస్ట్ ఖమ్మం ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు టి యు డబ్ల్యూ జె(ఐ జె యు ) గండారపు రామారావు , అంబటి శాంతయ్య గెజిటెడ్ రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు వెలుగు న్యూస్ రిపోర్టర్ శెట్టి సురేష్ గుండ్ల రాంబాబు జై భీమ్ రిపోర్టర్ తదితరులు పాల్గొన్నారు.

## 10వ తరగతి విద్యార్థులకు మోడల్ టెస్ట్ పేపర్లను పంపిణీ చేసిన మొహీద్ పటేల్ .



**జనవరి (23) సి కే న్యూస్ అబ్దుల్లా ఉస్మాన్ నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి.** నారాయణఖేడ్ జెడ్పీజీహెచ్ఎస్ ఉర్దూ మీడియం పాఠశాలలో ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో, సాలారే మిల్లత్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ సహకారంతో ఉర్దూ మీడియం 10వ తరగతి విద్యార్థులకు శుక్రవారం మోడల్ టెస్ట్ పేపర్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని నారాయణఖేడ్ ఎంఐఎం అధ్యక్షుడు న్యాయవాది మొహీద్ పటేల్ ఆధ్వర్యంలో నిర్వహించగా, ఆయన చేతుల మీదుగా విద్యార్థులకు పత్రాలు అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించి, దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. విద్యే భవిష్యత్తుకు పునాది అని పేర్కొంటూ, విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ హెడ్‌మాస్టర్ హన్మయ్య, ఉపాధ్యాయులు సయ్యద్ అబ్దుల్ మన్నాన్, మొహమ్మద్ పాషా మియా, ఎం.ఏ. ఫహీమ్, సిరాజుద్దీన్, సమ్రీన్ సుల్తానా, అస్రా బేగం, ఇమ్రాన్ అహ్మద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు. అలాగే ఎంఐఎం నాయకులు ఎం.ఏ. జబ్బార్, షేక్ అంజద్, చాంద్‌పాషా, మజార్ సాజిద్, మోహ్సిన్, మొయిజ్ ఖాన్, షరీఫ్ ఖురేషీ, అబ్దుల్లా ఉస్మాన్, ఇమ్రాన్, అహద్ తదితరులు మరియు 10వ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఎం పేషీ పేరుతో భారీ మోసం

- ప్రభుత్వ ఉద్యోగాల ఆశ చూపి లక్షలాది రూపాయలు వసూలు.
- ముఠా గుట్టు రట్టు, ఇద్దరు నిందితుల అరెస్ట్.

**అనకాపల్లి, సీ కే న్యూస్ జనవరి 23:** ముఖ్యమంత్రి కార్యాలయంలో (సిఎం పేషీ) ఉన్నత స్థాయి పరిచయాలు ఉన్నాయని, ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మించి సామాన్యులను మోసం చేస్తున్న అంతర్ జిల్లా మోసగాళ్ల ముఠాను అనకాపల్లి జిల్లా పోలీసులు అరెస్ట్ చేశారు. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు రోలుగుంట పోలీసులు ఈ ఆపరేషన్‌ను విజయవంతంగా పూర్తి చేశారు. రోలుగుంట మండలానికి చెందిన ఒక మహిళ డీఎస్సీ పరీక్షకు సిద్ధమవుతుండగా, ప్రకాశం జిల్లాకు చెందిన ఎరగోర్ల శ్రీను అనే వ్యక్తి ఆమె భర్తకు పరిచయమయ్యాడు. తనకు సీఎం కార్యాలయంలో పెద్దవారితో సంబంధాలు ఉన్నాయని, రూ.15 లక్షలు ఇస్తే ఫిబ్రవరి 2025 డీఎస్సీలో ఎస్జీటీ పోస్టు ఇప్పిస్తానని నమ్మబలికాడు. బాధితులకు నమ్మకం కలిగించేందుకు స్వయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతున్నట్లుగా రూపొందించిన ఒక నకిలీ ఆడియో క్లిప్పింగ్‌ను పంపాడు. బాధితులకు అనుమానం వచ్చినప్పుడల్లా, మంత్రి నారా లోకేష్ పీఏ భార్గవ్ చౌదరి మాట్లాడుతున్నట్లుగా మరొక వ్యక్తితో కాన్ఫరెన్స్ కాల్ మాట్లాడించాడు. ఉద్యోగం పేరుతో నిందితులు బాధితుల నుంచి విడతల వారీగా దాదాపు రూ.12.13 లక్షలు వసూలు చేశారు. ఉద్యోగం రాకపోవడంతో బాధితులు రోలుగుంట పోలీసులను ఆశ్రయించారు. దీని పై విచారణ చేపట్టిన పోలీసులు సాంకేతిక ఆధారాలతో నిందితులను పట్టుకున్నారు. ఎరగోర్ల శ్రీను (ప్రధాన నిందితుడు) ప్రకాశం జిల్లాకు చెందిన ఇతడిని ఈ నెల 16 న అరెస్ట్ చేశారు. ఇతను గతంలో విజయవాడలో లైన్మెన్ పోస్ట్ పేరుతో రూ.2.50 లక్షలు, అద్దంకిలో ఎస్సై పోస్ట్ పేరుతో రూ.11 లక్షలు వసూలు చేసిన పాత నేరస్తుడు. షేక్ సలీం (రెండవ నిందితుడు) విజయవాడకు చెందిన ఇతను శ్రీను ఇచ్చిన రూ.50,000/- కోసం మంత్రి పీఏ గా నటించి బాధితులను బెదిరించాడు. ఇతడిని నిన్న (22.01.2026) విజయవాడలో అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగాలు కేవలం మెరిట్ ప్రాతిపదికన, అధికారిక ప్రక్రియ ద్వారానే భర్తీ చేయబడతాయి. సీఎం పేషీ, మంత్రుల పీఏల పేరు చెప్పి ఎవరైనా డబ్బులు అడిగితే నమ్మవద్దు. ఇటువంటి మోసగాళ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి, అని సూచించారు. సమర్థవంతంగా పని చేసి నిందితులను పట్టుకున్న అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ ఎం.శ్రావణి, కొత్తకోట సీఐ జి.కోటేశ్వరరావు, రోలుగుంట ఎస్సై పి.రామకృష్ణా రావు, సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరువ చేయడంలో మీసేవ కేంద్రాలు కీలక పాత్ర పోషించాలి.



**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్..**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్), జనవరి 23,** ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ సకాలంలో చేరువ కావడంలో మీసేవ కేంద్రాలు కీలక పాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మెగా ఆధార్ క్యాంపుల ద్వారా ప్రజలకు విశేష సేవలు అందించిన మీసేవ కేంద్ర నిర్వాహకులకు కలెక్టర్ ప్రశంసా పత్రాలు అందజేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలవ్వాలంటే ప్రజలకు అవసరమైన ఆదాయ, కుల, జననమరణ ధృవీకరణ పత్రాలు, నివాస ధృవీకరణ పత్రాలు తదితర ముఖ్యమైన సర్టిఫికెట్ల జారీ ప్రక్రియ వేగవంతంగా జరగాలని అన్నారు. అలాగే విద్యార్థులకు స్కాలర్‌షిప్‌ల మంజూరు, వివిధ ప్రభుత్వ పథకాల కోసం దరఖాస్తుల స్వీకరణ, ఆధార్ సంబంధిత సేవలు వంటి అంశాల్లో మీసేవ కేంద్రాలు ప్రజలకు మొదటి సంప్రదింపు కేంద్రాలుగా పనిచేస్తున్నాయని తెలిపారు.

ప్రజలు వివిధ అవసరాల కోసం మీసేవ కేంద్రాలకు వస్తున్న నేపథ్యంలో, కేంద్ర నిర్వాహకులు పూర్తి అవగాహనతో సేవలు అందించడంతో పాటు, అవసరమైన పత్రాలు, విధానాలు, గడువులు తదితర అంశాలపై ప్రజలకు స్పష్టమైన సమాచారం అందించాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ సేవల్లో పారదర్శకత, వేగవంతమైన సేవల అందజేత లక్ష్యంగా మీసేవ వ్యవస్థ పనిచేయాలని, ప్రజల సమస్యలను సానుకూలంగా పరిష్కరించే దిశగా నిర్వాహకులు కృషి చేయాలని అన్నారు.

మెగా ఆధార్ క్యాంపుల నిర్వహణ ద్వారా వేలాది మందికి ఆధార్ నమోదు, సవరణ సేవలు అందించడం అభినందనీయమని పేర్కొంటూ, ఇదే విధంగా భవిష్యత్తులో కూడా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ మీసేవ కేంద్ర నిర్వాహకులను కోరారు. ప్రభుత్వప్రజల మధ్య వారధిగా మీసేవ కేంద్రాలు పనిచేస్తూ, సంక్షేమ పథకాల విజయవంతమైన అమలుకు తోడ్పడాలని ఆయన స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ మేనేజర్ సైదేశ్వరరావు, టి జి టి ఎస్ కృష్ణ మూర్తి, మీసేవ కేంద్ర నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## అరైవ్ అలైవ్ ఇది కేవలం కార్యక్రమం కాదు. ప్రాణ రక్షణ ఉద్యమం...

- ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు, యం.వి.ఐ వెంకట పుల్లయ
- ఇండస్ట్రియల్ ఏరియాలో అరైవ్ అలైవ్ అవగాహన కార్యక్రమం..




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం ప్రతినిధి,( సాయి కౌశిక్),జనవరి 23,** "అరైవ్ అలైవ్" కార్యక్రమాన్ని పట్టణంలోని స్థానిక ఇండస్ట్రియల్ ఏరియాలో ఇండస్ట్రియల్ యూనియన్ వారు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు, మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని కోరారు. యువత విచ్చలవిడిగా అతివేగంగా ప్రయాణించడం తో వారికే కాక ఇతరులకు కూడా ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తల్లితండ్రులు మైనర్లకు వాహనాలని ఎట్టి పరిస్థితిలో ఇవ్వవద్దని అన్నారు. నిమిషాల సమయం కోసం వేగంగా పయనించి నూరేళ్ల జీవితాన్ని పాడు చేసుకోవద్దని ఎమ్మెల్యే హితవు పలికారు. ప్రతి ఒక్కరూ తమ కుటుంబాల ను దృష్టిలో పెట్టుకొని హెల్మెంట్ తప్పనిసరిగా ధరించాలని హెల్మెట్ ధరించడంతో ప్రాణము ఉప్పు తప్పుతుందని అన్నారు. అనంతరం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వెంకట పుల్లయ, ట్రాఫిక్ ఎస్ఐ తిరుపతి, టౌన్ ఎస్ఐ సతీష్ పాల్గొని మాట్లాడుతూ... హెల్మెట్ ప్రాముఖ్యత, డ్రైవింగ్ లైసెన్స్, యువత అతివేగం పై పలు సూచనలు తెలియజేశారు. మద్యం సేవించి వాహనం నడపడం ప్రమాదం అని అన్నారు. అదే విధంగా గంజాయ్ కి యువత దూరంగా ఉండాలని కోరారు. మత్తులో వాహనాలు నడిపితే పెను ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని మద్యం సేవించి వాహనాలను నడపరాదని కోరారు. గంజాయి నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. గంజాయి విక్రయించిన సేవించిన కఠిన చర్య తీసుకోబడతాయని వారు స్పష్టం చేశారు. ఎవరైనా గంజాయి సరఫరా పై సమాచారం తెలిస్తే పోలీసులకు తెలపాలని కోరారు. సమాచారం తెలిపిన వారి పేర్లు గోప్యంగా ఉంచబడతాయని వారు అన్నారు. యువతలో మార్పు రావడం కోసమే హెల్మెట్ లేకపోయినా త్రిబుల్ రైడింగ్ చేసిన చలానాను విధించి హెచ్చరిస్తున్నామని అన్నారు. అదేవిధంగా సామాజిక మాధ్యమాలలో కూడా యువత అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు. వాట్సాప్ గ్రూప్ లో ఫార్వర్డ్ మెసేజ్ లు చేసే ముందు పరిశీలించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు ఉప సర్పంచ్ రత్నం కవిత, వార్డు సభ్యులు బొంబోతుల రాజీవ్, భీమవరపు వెంకటరెడ్డి, రత్నం రమాకాంత్, 14, 13, వార్డ్ నెంబర్లు ఇలమల అశోక్, తాటి ఉదయ్ తో పాటు ఇండస్ట్రియల్ యూనియన్ ప్రెసిడెంట్ తుం నారాయణ, వైస్ ప్రెసిడెంట్ రాంబాబు, సెక్రటరీ రాము, వైస్ సెక్రటరీ శ్రీను, కార్యవర్గ సభ్యులు, మరియు ఇండస్ట్రియ వరర్స్ ఆటో యూనియన్ నాయకులు, డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ ఫలాలు

- ఆడపడుచుల పెళ్లిళ్లకు కళ్యాణ లక్ష్మి-షాదిముబారక్ కొండంత అండ
- 232 మంది లబ్ధిదారులకు రూ.2.32కోట్ల ఆర్థిక సహాయం
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు
- కొత్తగూడెంలో అట్టహాసంగా చెక్కుల పంపిణీ



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి23,** అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందిస్తామని, పథకాల అమలులో ఎలాంటి వివక్ష ఉండబోదని, పారదర్శకంగా పథకాలు అమలు చేస్తున్నామని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. శుక్రవారం కొత్తగూడెం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలకు చెందిన 232 మంది లబ్ధిదారులకు సుమారు రూ. 2.32 కోట్ల విలువైన కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా ఒకే దఫాలో ఇంత పెద్ద సంఖ్యలో లబ్ధిదారులకు చెక్కులు అందజేయడం సంతోషంగా ఉందన్నారు. ఆడపిల్ల పెళ్లి చేసేటప్పుడు పేద తల్లిదండ్రులు అప్పుల పాలు కాకుండా ప్రభుత్వం అందిస్తున్న రూ. 1,00,116 ఆర్థిక సాయం కొండంత అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి తాము నిరంతరం కృషి చేస్తామని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూసే బాధ్యత తమపై ఉందని స్పష్టం చేశారు. కేవలం ఒక్క రోజులోనే ఐదు మండలాల ప్రజలకు ఇంత భారీ స్థాయిలో నిధులు విడుదల కావడం నియోజకవర్గ చరిత్రలో ఒక రికార్డు అని పేర్కొన్నారు. కార్యక్రమంలో కొత్తగూడెం కార్పొరేషన్ కమిషనర్ సుజాత, తహసీల్దార్లు పుల్లయ్య, శిరీష, కృష్ణ, కృష్ణప్రసాద్, సిపిఐ నాయకులు సలిగంటి శ్రీనివాస్, కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, యూసుఫ్, తోట రాజు, మాచర్ల శ్రీనివాస్, పొదిలి శ్రీనివాస్, మూడు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుపై దృష్టి

- ఏన్కూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెగా పేరెంట్స్ మీటింగ్



**సికే న్యూస్ ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఏన్కూరు జనవరి 23 2026:** ఇంటర్మీడియట్ విద్యా డైరెక్టర్ శ్రీ కృష్ణ ఆదిత్య ఐఏఎస్ ఆదేశాల మేరకు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులతో కలిసి మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మీటకోటి సింహాచలం మాట్లాడుతూ, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అమలవుతున్న విద్యా సంస్కరణలు, డిజిటల్ బోర్డుల వినియోగం,జీజుజు హీూ×చీూ, చీజుజు, జూూాజజు, జూూా వంటి పోటీ పరీక్షలకు ప్రత్యేక తరగతుల నిర్వహణ, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలపై వివరించారు. వచ్చే నెలలో నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు విద్యార్థులను సమాయత్తం చేయడంలో తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొని, విద్యార్థుల చదువు, క్రమశిక్షణ, హాజరు విషయాల్లో తల్లిదండ్రులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అధ్యాపకులు సుందర్, కృష్ణప్రసాద్, బాబూలాల్,రామారావు, వెంకటేశ్వరరావు, విజయలక్ష్మి, నరసింహరావు, రమాదేవి,కిషోర్ బాబు, రాజన్న, సాంబశివరావు, నవీన్ కుమార్, లైబ్రరియన్ కవిత, జూనియర్ అసిస్టెంట్ లావణ్య, ఆఫీస్ సుబార్డినేట్ సుహాసిని తదితరులు పాల్గొన్నారు. అలాగే పెద్ద సంఖ్యలో విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు ఈ సమావేశానికి హాజరై తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# ఖాళీగా ఉన్న డబుల్ బెడ్రూంలను పేద లంబాడీలకు కేటాయించాలి

- శేఖర్ నాయక్ డాడీ లంబాడి హక్కుల సాధన సమితి (డి.ఎల్.హెచ్.ఎస్.ఎస్) రాష్ట్ర కార్యదర్శి



**సి కె న్యూస్ ప్రతినిధి:** ఖమ్మం నగరంలో ఇల్లు లేని నిరుపేద లంబాడీలకు ఖాళీగా ఉన్న డబుల్ బెడ్రూంలను కేటాయించాలని డాడి లంబాడి హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యదర్శి దుంగ్రోతు శేఖర్ నాయక్ ప్రభుత్వాన్ని కోరారు. ఈరోజు స్థానిక రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్.డి.ఓ)ను కలిసి ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో ఉన్న డాడీ లంబాడీలకు సొంత ఇండ్లు లేవు, కూలి పని, చిరు వ్యాపారం చేసుకొని బ్రతుకుతున్నారని. ఉండడానికి ఇల్లు లేక నెలసరి కిరాయి (అద్దె) కట్టలేక దీనస్థితిలో జీవనం కొనసాగిస్తున్నార

ని తెలియజేశారు. ఖమ్మం నగరంలో డబల్ బెడ్రూములలో ఖాళీగా ఉన్న వాటిని అలాట్మెంట్ చేయాలని కోరారు. ఆర్డిఓ సానుకూలంగా స్పందిస్తూ వీరందరి లిస్ట్ కూడా తయారు చేసి వారి మొబైల్ నెంబర్ తో పాటు లిస్ట్ ఇవ్వగలరని అతి త్వరలోనే పునఃపరిశీలన చేసి తగిన న్యాయం చేస్తానన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల సంఘం నాయకుడు నాగరాజు మరియు డి.ఎల్.హెచ్.ఎస్.ఎస్ నాయకులు దోనవాన్ వెంకట్రావు, దోనవాన్ శీను, దేవత్ విజయ్, డోంగ్రోత్ నాన్నకు, దేవత్. మోతి. డొంగ్రోత్. ఉమా. దోనవాన్ కీర్తి. తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీ కె న్యూస్ తెలుగు దినపత్రిక 2026 క్యాలెండర్ ను ఆవిష్కరించిన.తహసీల్దార్ బాబ్జీ ప్రసాద్



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**

చింతకాని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బాబ్జీ ప్రసాద్ చేతుల మీదుగా శుక్రవారం సీ కె న్యూస్ తెలుగు దిన పత్రిక క్యాలెండర్ ను 2026 ఘనంగా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధి గా పనిచేస్తున్న సీ కె న్యూస్ తెలుగు దినపత్రిక ఇప్పటి సమాజానికి అవసరం అని, నిజాలను నిర్భయంగా వెలుగులోకి తెచ్చే వాస్తవ వార్త లను ప్రజల ముంగిట ఉంచుతుందని సమాజానికి దారి చూపే బాధ్యతను ఈ పత్రిక యాజమాన్యం సమర్థ వంతంగా నిర్వహిస్తొందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చింతకాని సీ కె న్యూస్ తెలుగు దినపత్రిక విలేకరి గుడిది పిచ్చయ్య , ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జొన్నలగడ్డ మల్లేశ్వరి , మనం న్యూస్ సీనియర్ జర్నలిస్ట్ ఖమ్మం ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు టి యు డబ్ల్యూ జె(ఐ జె యు ) గండారపు రామారావు , అంబటి శాంతయ్య గెజిటెడ్ రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులువెలుగు న్యూస్ రిపోర్టర్ శెట్టి సురేష్ గుండ్ల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# శిశు మందిర్ లో ఘనంగా అక్షరాభ్యాస మహోత్సవం

- విశిష్ట అతిథిగా అక్షరాభ్యాసములో పాల్గొన్న జిల్లా విద్యాశాఖ అధికారిని నాగలక్ష్మి
- శ్రీ సరస్వతి శిశు మందిర్ అధ్యక్షులు
- తాటిపల్లి శంకర్ బాబు ఆధ్వర్యంలో ఘనంగా అక్షరాభ్యాస వేడుకలు



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 23,**
శ్రీ సరస్వతి శిశు మందిర్ కూలీలైన్ కొత్తగూడెంలో వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని సామూహిక అక్షరాభ్యాసాలు ఘనంగా జరిగాయి పాఠశాల అధ్యక్షులు తాటిపల్లి శంకర్ బాబు ఆధ్వర్యంలో పాఠశాల పిల్లలకు శిశు తరగతుల అక్షరభ్యాస కార్యక్రమానికి హాజరైన శిశు తరగతుల పిల్లలకు ఉచిత పలకలు పుస్తకాలు అందజేశారు విశిష్ట అతిథిగా పాల్గొన్న జిల్లా విద్యాశాఖ అధికారిని నాగలక్ష్మి ని పాఠశాల ఆచార్యులు పూర్ణకుంభంతో ఆహ్వానిస్తూ ఘనంగా సత్కరించారు కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శిశువులకు అక్షరాలను దిద్దించి కార్యక్రమాన్ని ప్రారంభించారు పాఠశాల అధ్యక్షులు తాటిపల్లి శంకర్ బాబు రాజేశ్వరుల మనవరాలు 13 ఏళ్ల వయసులో రచించిన పారిషియన్ వానిసర్ అనే తెలుగు ఇంగ్లీషు నవలను వసంత పంచమి సందర్భంగా ఆవిష్కరించారు ఈ పుస్తకము విద్యార్థులకు స్ఫూర్తినిస్తుందని ఈ సందర్భంగా ఆమె అభివర్ణించారు పాఠశాల ఆచార్యులు ఇంగ్లీష్ పుస్తకాన్ని తెలుగులో అనువదించి అభినందనీయమని అన్నారు ఈ సందర్భంగా పాఠశాల అధ్యక్షులు విద్యార్థులకు అక్షరాభ్యాసములో పాల్గొన్న శిశు తరగతుల పిల్లలకు ఉచితంగా పలకలు పుస్తకాలు దుస్తులను బహుకరించారు పాఠశాల కోశాధికారి రామానుజన్ ఆర్ఎస్ మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలకు ఆస్తులు ఇవ్వడం ముఖ్యం కాదని విద్యాసంపదను ఇవ్వగలిగితే వారి మనుగడకు నాంది అవుతుందని ఆయన తల్లిదండ్రులకు హితవుపలికారు అక్షరాభ్యాస కార్యక్రమంలో పాఠశాల పరిసరాల మాజీ కౌన్సిలర్ కాసుల ఉమారాణి వెంకట్ దంపతులు విద్యార్థులకు పలకలు పుస్తకాలు ప్రసాదాలు అందించారు పాఠశాలకు ప్రతినెల 1500 రూపాయలు విరాళం అందజేస్తానని ఈ సందర్భంగా వారు తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి గుర్రం వెంకటరెడ్డి సభ్యులు మూడే మోహన్ రావు బాలిశెట్టి సత్యభామ పిల్లి రాజేశ్వరరావు వీరన్న కార్తీక్ వైశ్య ఇంటర్నేషనల్ ఫెడరేషన్ డైరెక్టర్లు పాఠశాల తల్లిదండ్రులు శిశు తరగతుల తల్లిదండ్రులు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు

# సీకే న్యూస్ దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ.

- కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మామిడి సత్తిరెడ్డి ఆధ్వర్యంలో.



**సికే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 23.**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని మొగిలిపాక గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మామిడి సత్తిరెడ్డి పాల్గొని. సి కే న్యూస్ దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించినారు. మీడియాతో మాట్లాడుతూ నిజాని నిర్భయంగా ప్రజలకు తెలియజేసే పత్రిక సి కె న్యూస్ దినపత్రిక అని అన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్యన వారధిగా ఉంటూ మంచి వార్తలు అందిస్తుందని సి కే న్యూస్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపినారు. ఈ క్యాలెండర్ ఆవిష్కరణలో భువనగిరి నియోజకవర్గ ఇన్చార్జి రిపోర్టరు జి బాలరాజు పాల్గొన్నారు.

# ఆత్మీయ అనుబంధం







**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చిన్ననాటి విద్యాబుద్ధులు నేర్పించిన తల్లి లాంటి టీచర్ ని కలిసిన సందర్భంలో.. టీచర్ కి స్టూడెంట్ కి ఆనందా భాష్పాలు. సంతోషంతో నిండిన అనుభూతి. చింతకాని మండల పరిధిలోని పందిళ్ళపల్లి ప్రభుత్వ పాఠశాలలో.. జరిగింది. మధిర నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ అనిల్ కుమార్ వెర్పల సతీమణి చింతకాని ప్రభుత్వ పాఠశాలలో.. పదవ తరగతి చదువుకున్న రోజుల్లో ఉపాధ్యాయునిగా, ప్రముఖ గాయని మనోరమ గారు ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తూ.. ఎందరికో మంచి మాటలు, సహాయం చేస్తూ.. ప్రోత్సహిస్తూ... తనకు పాఠాలు, పాటలు,చదువులో ప్రోత్సహించి నేర్పించిన గుర్తులతో 10 సంవత్సరాల విరామం తర్వాత పందిళ్ళపల్లి ప్రభుత్వ పాఠశాలలో మనోరమ గారు విధులు నిర్వహిస్తురు అని తెలుసుని, కుటుంబంతో.. కలిసి ఆనాటి తీపి గుర్తులను, నెమరు వేసుకుంటూ కొద్దిసేపు ముచ్చటించారు.

# రంజాన్ మాసంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేయాలి.



- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 23,**ఫిబ్రవరి 18వ తేదీ నుండి ప్రారంభమయ్యే పవిత్ర రంజాన్ మాసాన్ని దృష్టిలో ఉంచుకొని, జిల్లాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధ్యక్షతన రంజాన్ మాసంలో చేపట్టవలసిన ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని మసీదుల పరిసరాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహించాలని, మసీదు ఆవరణల్లో ఉన్న పిచ్చి మొక్కలు, చెత్తను తొలగించి పరిశుభ్రతను కాపాడాలని పంచాయతీ రాజ్ మరియు మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అలాగే త్రాగునీటి సరఫరా నాణ్యతను మెరుగుపర్చేందుకు బావులు, నీటి ట్యాంకులను శుభ్రపరచి బ్లీచింగ్ పౌడర్ వినియోగించాలని సూచించారు.
రంజాన్ మాసంలో ప్రార్థన సమయాలను దృష్టిలో ఉంచుకొని రెండు పూటలా త్రాగునీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. ప్రార్థన సమయాల్లో విద్యుత్ అంతరాయం కలగకుండా నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా ముందస్తు చర్యలు చేపట్టాలని, ప్రతి మసీదు పరిధిలోని లైన్‌మన్ ఫోన్ నంబర్లను మసీదు పెద్దలకు అందుబాటులో ఉంచాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు.
ప్రార్థనా మందిరాల వద్ద అత్యవసర పరిస్థితుల కోసం అంబులెన్సులు అందుబాటులో ఉండే విధంగా పర్యవేక్షణ చేపట్టాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అలాగే ప్రార్థనా మందిరాల వద్ద శాంతిభద్రతలు కాపాడేందుకు అవసరమైన బందోబస్తు ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని పోలీస్ శాఖ అధికారులకు సూచించారు.
రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని పాలు తదితర నిత్యావసర వస్తువులు సరిపడా అందుబాటులో ఉండేలా డైరీ అభివృద్ధి శాఖ అధికారులతో సమన్వయం చేసి తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అలాగే జిల్లాలో ఉన్న అన్ని మసీదులు, వాటి మత పెద్దల పూర్తి వివరాలను సంబంధిత శాఖలు సమర్పించాలని కోరారు.
రంజాన్ మాసం సందర్భంగా ప్రజలు అవసరమైన వస్తువులు కొనుగోలు చేయడంలో ఇబ్బందులు కలగకుండా దుకాణాలు ఎక్కువ సమయం తెరిచి ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని కార్మిక శాఖ అధికారులకు సూచించారు.
ప్రశాంతమైన వాతావరణంలో, సామరస్యంతో ప్రజలందరూ ఆనందంగా రంజాన్ పండుగను జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆకాంక్షించారు.
ఈ సమావేశంలో మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి సంజీవరావు, కార్మిక శాఖ అధికారి షర్ఫుద్దీన్, పోలీస్ శాఖ అధికారులు, మిషన్ భగీరథ అధికారులు,జిల్లా అదనపు వైద్య అధికారి, కొత్తగూడెం పాల్వంచ ఇల్లందు మణుగూరు మున్సిపల్ కమిషనర్లు, మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# చేనేత కార్మికుల రిలే నిరాహార దీక 23.



**సికే న్యూస్** వలిగొండ మండల కేంద్రంలో గత రెండు రోజులుగా చేనేత కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని జిల్లా చేనేత జౌళి శాఖ ఏ.డి శ్రీనివాస్ సందర్శించారు.
చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు జిల్లా నందయ్య మాట్లాడుతూ.. వలిగొండ మండలంలో 150 మంది చేనేత కార్మికులకు 1 కోటి 8 లక్షల నాలుగు వేల రూపాయలు రుణమాఫీ , 315 చేనేత కార్మికులకు నేతన్న పొదుపు 8 నెలలుగా పెండింగ్లో ఉన్నాయని వెంటనే నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.
చేనేత కార్మికులకు ఆరోగ్య భీమా అందించాలని, వర్క్ షెడ్ల ఏర్పాటుకు కృషి చేయాలని డిమాండ్ చేశారు...
ఏడి శ్రీనివాస్ మాట్లాడుతూ రుణమాఫీ కి సంబంధించి రెండు మూడు రోజుల్లో నిధులు విడుదలవుతాయని చెక్కులు అందజేస్తామని హామీ ఇచ్చారు. నేతన్న పొదుపు, ఇతర సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళతామని తెలియజేశారు.
ఏడి శ్రీనివాస్ హామీ మేరకు చేనేత కార్మికులు రిలే నిరాహార దీక్షను విరమించారు.
ఏడి శ్రీనివాస్ స్థానిక ఎమ్మార్వో దశరథ కార్మికులకు నిమ్మరసం అందజేసి దీక్ష విరమింప చేశారు.
పట్టణ సంఘం గౌరవ అధ్యక్షుడు సాయి యాదగిరి , పద్మశాలి సంఘం అధ్యక్షులు గంజి వెంకటేశ్వర్లు , కార్మిక సంఘం అధ్యక్షులు జిల్లా నరేందర్ ,మార్కండేయ అసోసియేషన్ అధ్యక్షులు మిరియాల భాస్కర్ , మరియు వలిగొండ పట్టణ చేనేత కార్మికులు, గంజి నారాయణ, దొంత శంకరయ్య ,
నామాల జగన్మోహన్ ,పెండే విగ్నేష్ , గుంటి రవీందర్ , గంజి బాల నరసింహ, ఐటి పాముల మీనయ్య, ఎలగందుల లెనిన్ , వంగరి రమేష్ ,మిర్యాల వెంకటేశం, మహేశ్వరం చంద్రమౌళి, కూరపాటి భూమయ్య , గర్దాస్ మనోహర్ చిందంసత్తయ్య,గంజి వెంకటేశం, పాపని రాజు, మేన ఆంజనేయులు, గర్దాస్ ఆంజనేయులు, గుంటి రమేష్, చిందం యాదగిరి, పారుపల్లి నరసింహ, రచ్చ వెంకటేశం, ఎక్కలాదేవి శ్రీనివాస్, బోడో కుమార్, కర్నాటి వెంకటేశం, ముదుదొడ్ల శేఖర్, రచ్చ సంతోష్, గంజి ఉపేందర్, పారుపల్లి వెంకటేశం, గంజి చంద్రయ్య, సుంకి విక్రమ్, మరియు వెలువర్తి మిశ్రమ చేనేత సహకార సంఘం చేనేత కార్మికులు వేముల భాస్కర్ నామాల ఉప్పలయ్య కొండ లక్ష్మయ్య ఎక్కలదీవి సిద్దయ్య రవ్వ శ్రీరంగం చిందం వెంకటేశం, మహేశ్వరం ఇస్తారి, మరియు చేనేత కార్మికులు పాల్గొన్నారు

# కీర్తిశేషులు ,తుమ్మల నరసయ్య సేవ సమితి నూతన కమిటీ ఎన్నిక.



**సి కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 23.**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం ఆరూరు గ్రామంలో తుమ్మల నర్సయ్య సేవ సమితి నూతన కమిటీ ని ఎన్నుకోవడం జరిగింది అధక్షలు గా ఆవుల సత్యనారాయణ యాదవ్ ని, ప్రధాన కార్యదర్శి గా వెలిమినేటి సంతోష్ గా, గౌరవ ఆధాక్షులు గా బండారు నర్సింహా రెడ్డి. కశిరబోయిన లింగయ్య ,చిలుక మర్రి కనకచారి, బండి రవి కుమార్.గౌరవ సలహాదారులు గా తుమ్మల మధుసూదన్ , తుమ్మల శ్రీనివాస్ తుమ్మల మురళి ,తుమ్మల సంతోష్ తుమ్మల కరుణాకర్ రెడ్డి, పిసటి వీర రెడ్డి, గడ్డల నర్సింహా ,పోలెపాక చంద్రయ్య ,పోలేపక చెమ్మయ్య. నల్ల శ్రీనివాస్ , మరియు ఉపాధక్షలు గా ఆవుల అంజయ్య ,సుక్క రాంచంద్రు, సుంకి ఆనంద్ కార్యదర్శులు లు గా మర్రి నాగరాజు, బత్తిని వెంకటేశం, మీసాల మత్స్యగిరి, కోశాధికారి గా కొయ్యగురా మధుయాదవ్, సహాయ కార్యదర్శులు కోడితల లక్ష్మయ్య, వెలిమినేటి వెంకటేష్ ( చిన్న ), పోలేపక మహేష్, డైరెక్టర్స్ వెంపటి మహేష్, కశిరబోయిన మహేష్, పాక నవీన్, దామెర నర్సింహా, భోగరం ఎల్లయ్యను, ఎన్నుకోవడం జరిగింది ఈ కమిటీ ని తుమ్మల నర్సయ్య కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది,

# సరస్వతీ, వసంతపంచమి పూజలో పాల్గొన్న, సర్పంచ్ పాలక వర్గం



**జనవరి (సీ కే న్యూస్) చేగుంట/** వసంత పంచమి సందర్భంగా, దౌల్తాబాద్ మండలం గొడుగుపల్లి గ్రామంలో ఓటర్ దినోత్సవం వేడుకలు గ్రామ సర్పంచ్ మద్దెల వనజస్వామి ఆధ్వర్యం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ మద్దెల స్వామి, ఉపసర్పంచ్ దుర్గని, దీపిక, పంచాయతీ పాలక వర్గం సభ్యులు కర్ర మహేశ్, దుర్గని నర్సింలు, పంచాయతీ కార్యదర్శి మల్లేశం, జిపిఓ దేవదాస్, ఆశా వర్క్ లు అంగన్వాడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు,

# పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో రోడ్డు భద్రత వారోత్సవాలు

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**నాగులవంచ ప్రభుత్వ జూనియర్ కళాశాల లో చింతకాని పోలీస్ ల ఆధ్వర్యంలో రోడ్డు భద్రత వారోత్సవాలు శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాలు నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై చింతకాని ఏఎస్ఐ సువర్ణ బాబు విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు లైసెన్స్ లేకుండా వాహననాలు నడప రాదని, రోడ్ యాక్సిడెంట్ ద్వారా తల్లిదండ్రులకు భారం కావద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చీరూ పి ఓ మల్లయ్య రోడ్డు భద్రత ప్రమాదాల నివారణపై అప్రమత్తత ను వివరిస్తూ హెల్మెట్ లేకుండా వాహనం నడుపవద్దని, మైనర్ విద్యార్థుల వాహనాలు నడపరాదని , త్రిబుల్ రైడింగ్ చేయరాదని వివరిస్తూ రోడ్డు ప్రమాదాలపై పాడిన పాట విద్యార్థులను ఆకట్టుకుంది.అనంతరం



విద్యార్థులు , అధ్యాపకులచే రోడ్డు భద్రత నియామాలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ అలప్రసాద్ , కళాశాల అధ్యాపకులు కృష్ణార్జున, వెంకటరెడ్డి. శ్రీనివాసరావు, రాంబాబు, నాగేశ్వరరావు, వీరాంజనేయులు , ఐలేశ్వర్, ఉష , వేణుగోపాల్ కళాశాల సిబ్బంది పాల్గొన్నారు

# 23-1-2026 - శుక్రవారం శ్రీపంచమి శ్రీమాత పదార్చన ఉదయం 6గం?లకు మహాకాళి, మహాలక్ష్మి, మహా సరస్వతి



**సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 23.**అమ్మవార్లకు అభిషేకం, గురుప్రార్థన, దీక్షాగ్రహణం, ఋత్విక్ వరణం, పంచగవ్య ప్రాశన, మాతృకా స్థాపన, యాగశాలా సంస్కారం, యాగశాలా ప్రవేశం, షోడశ స్తంభ స్థాపన, కర్కరీ స్థాపన, వాస్తు పర్యగ్నికరణం, వాస్తు, నవగ్రహ, యోగినీ, క్షేత్రపాలక, సర్వతోభద్ర, లింగతోభద్ర, సుదర్శన, శ్రీచక్ర యంత్ర మంటప ఆరాధన. సహస్ర శ్రీసూక్త హటరీమాంగ అగ్నిప్రతిష్ఠ, ప్రధాన కలశ స్థాపన, సరస్వతీ సూక్తహటరీమం, హారతి, తీర్థప్రసాద వితరణ. సాయంత్రం 5.30 గం?కు - శ్రీపంచమీ పురస్సర సహస్ర నామార్చన, శ్రీ మహా సరస్వతీ అమ్మవారికి తెల్ల కలువలతో అర్చన, భేరీ పూజ, భేరీ తాడనం, షోడశ రాగ గానం, ప్రదోష కాలార్చన, చతుషష్టి పూజ, వేదస్వస్తి, రాజోపచారములు, హారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ. శ్రీమాత పదార్చన ఉ? 10.00 గం?లకు సాయంత్రం సంస్కృతి కార్యాక్రమం:-శ్రీ శాంఖరి కూచిపూడి నృత్య సంగీత అకాడమీ వారిచే నృత్య సేవా

# ఈపీఎఫ్?ఓ నిధి ఆప్కే నికట్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి ...

**ప్రాంతీయ పీ.ఎఫ్. కమీషనర్ శ్రీనివాస్**

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జనవరి -24**
ఖమ్మం జిల్లాలోని సంస్థల యజమానులు, ఉద్యోగులు, పెన్షనర్లు ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్, జిల్లా కార్యాలయం, ఖమ్మం వారు జనవరి 27న (మంగళవారం) ఉదయం 9:30 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు "నిధి ఆప్కే నికట్ కార్యక్రమాన్ని ఖమ్మం మామిళ్ళ గూడెంలోని శ్రీ చైతన్య స్కూల్ వద్ద నిర్వహించనున్నట్టు ప్రాంతీయ పీ.ఎఫ్. కమీషనర్ వై.డి. శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ఉద్యోగులు, యజమానులు, పెన్షనర్లకు వివిధ సేవలు, అవగాహన కార్యక్రమాలు అందించ బడతాయి అని అన్నారు. ఉద్యోగుల కోసం ఆన్?లైన్ సేవలపై అవగాహన కల్పించడం, కొత్తగా కవరైన సంస్థల యజమానులకు పరిచయం, ఆన్ లైన్ సేవల వివరాలు, పెన్షనర్ లకు జీవన్ ప్రమాణ, ఇతర సమస్యల పరిష్కారం, ప్రధాన మంత్రి వికసిత్ భారత్ రోజ్ గార్ యోజనపై అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ప్రాంతీయ పీ.ఎఫ్. కమీషనర్ శ్రీనివాస్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# డ్రై డే, ఫ్రై డే, చందాయి పేటలో,



**జనవరి 23 (సీ కే న్యూస్) చేగుంట :**చేగుంట మండల్ చందాయిపేట నూతనంగా ఎన్నికైన సర్పంచ్ తాలూకా మహేశ్వరి ఆధ్వర్యంలో డ్రై డే ఫ్రై డే కార్యక్రమం పంచాయతీ సెక్రటరీ కృష్ణతో కలిసి నిర్వంచారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గ్రామాలలో డెంగ్యూ, మలేరియా, సీజనల్ వ్యాధులు నివారణకు, గ్రామంలో ఉన్న ఇండ్లలో,దోమల ఉత్పత్తి అరికట్టేందుకు, ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ మహేశ్వరీ సాయిబాబా తెలిపారు,గ్రామం లో ఉన్న ప్రజలు తమ ఇళ్ల పరిసరాల్లో ఉన్న నీళ్ల కుండీలు, వాటర్ ట్యాంక్ లల్లో, నిల్వ ఉన్న నీటిని ప్రతి ఒక్కరూ, ప్రతి శుక్రవారం కుండీలో ఉన్న నీటిని, తొలగించి, పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు, ఈ కార్యక్రమం లో పంచాయతీ సెక్రటరీ కృష్ణ, ఉపసర్పంచ్ నగేష్ గుప్తా, అంగన్వాడీ టీచర్, ఆశవర్కర్ లు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీ కె న్యూస్ తెలుగు దినపత్రిక 2026 క్యాలెండర్ ను ఆవిష్కరించిన డాక్టర్ అల్తాఫ్ మెడికల్ ఆఫీసర్



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని పి హెచ్ సి హాస్పిటల్ డాక్టర్ అల్తాఫ్ మెడికల్ ఆఫీసర్ చేతుల మీదుగా శుక్రవారం సీ కె న్యూస్ తెలుగు దిన పత్రిక క్యాలెండర్ ను 2026 ఘనంగా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధి గా పనిచేస్తున్న సీ కె న్యూస్ తెలుగు దినపత్రిక ఇప్పటి సమాజానికి అవసరం అని, నిజాలను నిర్భయంగా వెలుగులోకి తెచ్చే వాస్తవ వార్త లను ప్రజల ముంగిట ఉంచుతుందని సమాజానికి దారి చూపే బాధ్యతను ఈ పత్రిక యాజమాన్యం సమర్ధ వంతంగా నిర్వహిస్తోందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చింతకాని సీ కె న్యూస్ తెలుగు దినపత్రిక విలేకరి గుడిది పిచ్చయ్య , కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వీరేందర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జొన్నలగడ్డ మల్లేశ్వరి , మనం న్యూస్ రిపోర్టర్
సీనియర్ జర్నలిస్ట్ ఖమ్మం ప్రెస్ క్లభ్ ఉపాధ్యక్షులు టి యు డభ్ల్యూ జె(ఐ జె యు ) గండారపు
రామారావు , అంబటి శాంతయ్య గెజిటెడ్ రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు వెలుగు న్యూస్ రిపోర్టర్
శెట్టి సురేష్ గుండ్ల రాంబాబు జై భీమ్ రిపోర్టర్ చిట్టి మోదుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మనం తెలుగు దినపత్రిక 2026 క్యాలెండర్ ను ఆవిష్కరించిన.తహసీల్దార్ బాబ్జీ ప్రసాద్

- మనం క్యాలెండర్ ను ఆవిష్కరించిన డాక్టర్ అల్తాఫ్



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బాబ్జీ ప్రసాద్ చేతుల మీదుగా శుక్రవారం మనశీ న్యూస్ తెలుగు దిన పత్రిక క్యాలెండర్ ను 2026 ఘనంగా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధి గా పనిచేస్తున్న మనం
తెలుగు దినపత్రిక ఇప్పటి సమాజానికి అవసరం అని, నిజాలను నిర్భయంగా వెలుగులోకి తెచ్చే వాస్తవ వార్త లను ప్రజల ముంగిట ఉంచుతుందని సమాజానికి దారి చూపే బాధ్యతను ఈ పత్రిక యాజమాన్యం సమర్ధ వంతంగా నిర్వహిస్తోందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చింతకాని మనం
తెలుగు దినపత్రిక విలేకరి , ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జొన్నలగడ్డ మల్లేశ్వరి , మనం న్యూస్సీనియర్ జర్నలిస్ట్ ఖమ్మం ప్రెస్ క్లభ్ ఉపాధ్యక్షులు టి యు డభ్ల్యూ జె(ఐ జె యు ) గండారపు రామారావు , అంబటి శాంతయ్య గెజిటెడ్ రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులువెలుగు న్యూస్ రిపోర్టర్ శెట్టి సురేష్ గుండ్ల రాంబాబు జై భీమ రిపోర్టర్ సికి న్యూస్ రిపోర్టర్ గుడిది పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఏసీపి వసుంధర ఆధ్వర్యంలో తల్లాడ లో Arrive & Alive కార్యక్రమం





- రోడ్డు భద్రత ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు.
- ప్రతి పౌరుడు వ్యక్తిగత బాధ్యతగా భావించాలి.
- అవగాహన ర్యాలీలో పాల్గొన్న ఏసిపి వసుంధర యాదవ్.

**తల్లాడ, జనవరి 23 (సీకే న్యూస్ రిపోర్టర్ విజయ్):** తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న జాతీయ రోడ్డు భద్రత మహోత్సవం. 2026 కార్యక్రమాల నేపథ్యంలో ఈ నెల 1 నుంచి 31 వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత పై విస్తృత అవగాహన కార్యక్రమలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా శుక్రవారం తల్లాడ ఎస్ఐ వెంకటకృష్ణ ఆధ్వర్యంలో క్రీస్తు జ్యోతి కళాశాల విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన ర్యాలీ ప్రధాన కూడలిలో విద్యార్థులతో ప్రతిజ్ఞ నిర్వహించారూ. ఈ కార్యక్రమంలో ఏసిపి వస్తుందరా యాదవ్ పాల్గొని తమ పరిధిలోని అంశాలపై మాట్లాడారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని అదేవిధంగా రోడ్డు భద్రత అనేది ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి వ్యక్తిగత బాధ్యత అని తెలిపారు. 18 సంవత్సరాల లోపు వయసు కలిగిన వారు, డ్రైవింగ్ లైసెన్స్ లేనివారు వాహనాలు నడపడం చట్ట రీత్యా నేరమని, ఇలాంటి నిర్లక్ష్యం ఈ ఉత్త భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టే అవకాశం ఉందని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ వినియోగించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం అధిక వేగంతో ప్రయాణించడం రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణమని పేర్కొంటూ, చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణాంతకంగా మారవచ్చు అని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలు లైసెన్స్ లేకుండా వాహనాల నడపకుండా జాగ్రత్తలు తీసుకోవాలని యువత రోడ్డు నిబంధన గౌరవిస్తూ బాధ్యతయుత పౌరులుగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు, రోడ్డు ప్రమాదంలో పురాణాష్టం కుటుంబాలకు తీరని దుఃఖాన్ని మిగులుస్తుందని ముందస్తు జాగ్రత్తలతో ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా సిఐ. మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు పాటించి తమ ప్రాణ భద్రతతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడుకోవాలని కోరారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో సిబ్బందికి హెల్మెట్లను అందజేసారు. ఈ కార్యక్రమంలో తల్లాడ ఎస్సై 2 వెంకటేష్, పోలీస్ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# ముద్దునూరులో సారధి కళాకారుల ప్రదర్శన



**తల్లాడ, జనవరి 23 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:**జిల్లా కలెక్టరు ఆదేశానుసారం, జిల్లా సమాచార మరియు పౌర సంబంధాల శాఖ అధికారి ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారధి (టి ఎస్ ఎస్) కళాకారులు శుక్రవారం తల్లాడ మండలంలోని ముద్దునూరు గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను తమ ఆటపాట ద్వారా ప్రజలకు వివరించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఆరు గ్యారెంటీలను, పచ్చదనం పరిశుభ్రత, రోడ్డు ప్రమాదాలు, హెల్మెట్ ధరించడం, మాదకద్రవ్యాల నిర్మూలన, సైబర్ నేరాలపై కాల్వ కట్ల జాన్ కళాబృందం అవగాహన చైతన్య కళారూపాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు నలగాటి సుధాకర్ రావు, పరకాల అజయ్, పిడియాల లక్ష్మణ్, కొండ్రు జ్యోతి, సునీత, తదితరులు పాల్గొన్నారు.

# శిక్షణ పూర్తి చేసిననూతన సర్పంచులకు ధ్రువీకరణ పత్రాలు అందజేసిన జిల్లా అధికారులు.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**నూతన సర్పంచులు 5వ రోజు శిక్షణ భాగంగా ఖమ్మంలో ఏర్పాటు చేసిన జిల్లా పంచాయతీ రాజ్ మౌలిక వనరుల కేంద్ర భవనము(ఞా=జ) భవనములో చివరి శిక్షణ పూర్తి చేసిన సర్పంచులకు తెలంగాణ గ్రామీణ అభివృద్ధి సంస్థ ద్వారా సర్పంచులకు ధ్రువీకరణ పత్రము అందజేశారు సర్పంచులు ఎగ్జామ్ లో ఉత్తీర్ణత సాధించిన వారికి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మినిస్ట్రీ ఆఫ్ పంచాయతీరాజ్ సంస్థ ద్వారా సర్పంచులకు సర్టిఫికెట్ అందజేశారు ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు డిస్టిక్ పంచాయతీ ఆఫీసర్ టీ. రాంబాబు. డివిజనల్ పంచాయతీ అధికారి కల్లూరు మండలం జి. విజయలక్ష్మి మండల పంచాయతీ ఆఫీసర్ కే. శ్రీదేవి .పరిపాలనా అధికారి,జిల్లా పంచాయతీ అధికారి రాజేశ్వర్ ఏనుకూర్ మండల పంచాయితీ అధికారి.జివి స్ నారాయణ. టి. కృష్ణ,టి.శాస్త్రి. ఎంపీడీవో చలపతి, పాల్గొన్నారు చింతకాని మండలం లోని తిరులపురం సర్పంచ్ చాపల మడుగు వీరబాబు, మరియు మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, మరియు బోనకల్లు, ఎర్రుపాలెం, మధిర, రఘునాథపాలెం, కొనిజర్ల, వైరా, మండల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు

# రవణమ్మ బావున్నావా?

తల్లాడ లో మట్టమ్మ హోటల్ యజమాని రవణమ్మను పలకరించిన ఏసీపి వసుంధర

**తల్లాడ జనవరి 23 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:** రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో భాగంగా ఏసీపీ వసుంధర తల్లాడ మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా ూతీఱజవ ు ూశ్రీఱజవ కార్యక్రమంలో భాగంగా ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తనకు కనిపించిన తల్లాడ మండలం ప్రముఖ మట్టమ్మ హోటల్ లో యజమాని రవణమ్మను పలకరించారు. ఆమె ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఏసీపి స్థాయి అధికారి తనను పలకరించడంతో రవణమ్మ సంతోషానికి అవధులు లేకుండా పోయాయి. తనను పలకరించిన ఏసిపి వస్తుందరకు రవణమ్మ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



# డాన్ బోస్కో పాఠశాలలో వసంత పంచమి సరస్వతి దేవి పూజ వేడుకలు



**తల్లాడ: జనవరి 23 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్**
శుక్రవారం రోజున తల్లాడ మండలంలోని పినపాక డాన్ బోస్కో పాఠశాలలో వసంత పంచమి సందర్భమున సరస్వతి దేవి పూజ వేడుకలు ఘనంగా నిర్వహించబడినాయి. ఇట్టి పూజలకు ముఖ్య అతిథులుగా ఫాదర్ నిరీక్షణ్ పాల్గొన్నారు.

పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు కరెస్పాండెంట్ ఫాదర్. వై. ప్రదీప్ రెడ్డి తమ తొలి పలుకులతో ఈ సందర్భాన్ని పురస్కరించుకొని తనదైన శైలిలో సరస్వతి ఆశీస్సులతో తన సందేశాన్ని అందించారు. సరస్వతి దేవిని చదువుల తల్లిగా, మల్లెపూవు వలే, పున్నమి చంద్రుని వలే, మంచు వలే, ముత్యారహారం వలే, స్వచ్ఛమైన తెల్లని ధవళ వస్త్రములను ధరించి శ్వేత పద్మమునందు ఆశీనురాలైనట్లుగా, బ్రహ్మ విష్ణు,మహేశ్వరులు తదితర దేవతలచే నిత్యం స్తుతింపబడే శక్తిగా, సకల విద్యలకు దేవతగా వర్ణించారు.

గౌరవప్రదమైన భక్తి ప్రపత్తులతో సరస్వతి దేవి చిత్రపట్టమునకు అతిథులు ఫాదర్. నిరీక్షణ పూలమాల వేసి నివాళులర్పించారు. తదుపరి పాఠశాల ఉపాధ్యాయురాలు మేడం శ్రీ లక్ష్మి, ప్రధానోపాధ్యాయులు మరియు తదితరులు సంప్రదాయ పద్ధతిలో కొబ్బరికాయతో ఆశీస్సులు పొందారు. సాంప్రదాయ పద్ధతిలో కొబ్బరికాయలను సమర్పించారు.

ముఖ్య అతిథులు సరస్వతి దేవి శ్లోకం విద్యార్థులతో పాడించి తన అమూల్యమైన సందేశమును విద్యార్థులకు ఇచ్చారు. తదనంతరం విద్యార్థులందరు సరస్వతి దేవికి తమ యొక్క విన్నపములను సమర్పించుకున్న పిదప జాతీయగీతంతో ఈ పూజను ముగించారు. ఈ శుభ సందర్భమున విద్యార్థులందరికీ మిఠాయిలు పంచారు.

# రోడ్డు విస్తరణ పనులకు ప్రజలు సహకరించాలి...

- మంత్రి తుమ్మల నాగేశ్వర రావు
- ఖమ్మం 53వ డివిజన్ లో సీసీ రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జనవరి -24:**నగరంలో రోడ్డు విస్తరణ పనులు చేపట్టేందుకు ప్రజలు సహకరించాలని రాష్ట్ర వ్యవసాయ, చేనేత, జౌళి, సహకార, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు.

మంత్రి , శుక్రవారం ఖమ్మం 53వ డివిజన్ లో 3 కోట్ల 98 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు, సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు.

దివ్యాంగుల సహకార సంస్థ ఆధ్వర్యంలో ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 33 మంది దివ్యాంగులకు మూడు చక్రాల వాహనాలను మంత్రి చేతుల మీదుగా అందజేశారు.

ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ రాబోయే తరాలకు ఉపయోగపడే విధంగా నగరంలో రహదారుల విస్తరణ పనులు ప్రజలు ఒప్పుకుంటే చేపడతామని అన్నారు. ప్రస్తుతం చేస్తున్న అభివృద్ధి పనులు పది కాలాల పాటు ప్రజలకు ఉపయోగపడేలా నాణ్యతతో నిర్మించాలని అన్నారు.

నగరంలో ప్రజలు ప్లాస్టిక్ వాడటం తగ్గించాలని అన్నారు. మురికి కాల్వలో చెత్త వేయడం ద్వారా నీటి ప్రవాహానికి అడ్డంకిగా మారి దోమలు పెరిగి ప్రజలు రోగాల బారిన పడుతున్నారని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. నగరం పరిశుభ్రంగా ఉంటే మన ఆరోగ్యాలు బాగుంటాయని, మన సంపద పెరుగుతుందని అన్నారు.

దేశ రాజధాని ఢిల్లీలో నేడు గాలి సరిగాలేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఆ పరిస్థితి మనకు రావద్దని మంత్రి తెలిపారు. ఖమ్మం జిల్లాకు అవసరమైన విద్య, వైద్యం, జాతీయ రహదారులు, నీటి పారుదల ప్రాజెక్టులకు సంబంధించిన అభివృద్ధి పనులను తమ ప్రభుత్వం పూర్తి చేస్తుందని మంత్రి అన్నారు.

నగరంలోని డివిజన్ లలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన పనులు నిర్మించడంతో పాటు వాటిని సరిగ్గా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

దివ్యాంగుల సంక్షేమం కోసం అవసరమైన కార్యక్రమాలను జిల్లాలో కట్టుదిట్టంగా అమలు చేయాలని మంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఖమ్మం మేయర్ పూనుకొల్లు నీరజ మాట్లాడుతూ 2 కోట్ల 43 లక్షలతో నిర్మించిన అర్బన్ హెల్త్ సెంటర్ ను నేడు ఉదయం మంత్రివర్యులు ప్రారంభించారని, దీని వల్ల 7 డివిజన్ల వరకు ప్రజలకు వైద్య సేవలు అందుతాయని అన్నారు. మనం చేస్తున్న అభివృద్ధి పనులకు విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు.

రోడ్డు విస్తరణ, లింక్ రోడ్ల నిర్మాణ పనులపై మంత్రివర్యులు ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు. గాంధీ చౌక్ వద్ద మరో హెల్త్ సెంటర్ నిర్మాణం పూర్తి చేశామని, దీనిని త్వరలో ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.

క్లీన్ అండ్ గ్రీన్ గా ఖమ్మం నగరం అభివృద్ధి చేసేలా చర్యలు చేపట్టామని అన్నారు. 155 కోట్లతో మార్కెట్ యార్డు అభివృద్ధి చేస్తున్నామని, నగరంలో తీగల వంతెన, ఖమ్మం ఖిల్లాకు రోప్ వే నిర్మాణం వంటి పనులు చేపట్టినట్లు తెలిపారు.

అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఖమ్మం నగరానికి అవసరమైన అభివృద్ధి పనులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ మంత్రివర్యులు మంజూరు చేస్తున్నారని అన్నారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ నుంచి అధికారులు విశేష కృషితో అభివృద్ధి పనులను ప్రణాళికా ప్రకారంగా పూర్తి చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో డిడబ్ల్యూఓ విజేత, ఆర్డీఓ నరసింహా రావు, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్,
కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధులు నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలి....



ఎన్నికల శిక్షణా నోడల్ అధికారి శ్రీరామ్
మునిసిపల్ ఎన్నికల నిర్వహణ నోడల్ అధికారులు, రిటర్నింగ్ అధికారులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించిన శిక్షణా నోడల్ అధికారి

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జనవరి -24:**
ఎన్నికల నిబంధనలపై అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని మునిసిపల్ ఎన్నికల శిక్షణా నోడల్ అధికారి కొండపల్లి శ్రీరామ్ అన్నారు. మునిసిపల్ ఎన్నికల నోడల్ అధికారులు, రిటర్నింగ్ అధికారులకు స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఎన్నికల నిర్వహణపై అవగాహన కల్పిస్తూ ఎన్నికల విధుల పట్ల శిక్షణా నోడల్ అధికారి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా శిక్షణా నోడల్ అధికారి కొండపల్లి శ్రీరామ్ మాట్లాడుతూ ప్రతి అధికారి కొత్తగా ఎన్నికలను నిర్వహిస్తున్నట్లు భావించి జాగ్రత్తగా నిబంధనల ప్రకారం విధులు నిర్వహించాలని, ఎక్కడా నిర్లక్ష్యం ప్రదర్శించడానికి వీలు లేదని అన్నారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు ఈవిఎం యంత్రాలతో జరిగితే, మునిసిపల్ ఎన్నికలు బ్యాలెట్ ద్వారా జరుగనున్నాయి అని, ప్రతి చిన్న అంశాన్ని, అనుమానాలను శిక్షణలో పూర్తి స్థాయిలో విచారించి తెలుసుకోవాలని సూచించారు. ట్రైనింగ్ హాల్ నుంచి సంపూర్ణ అవగాహన తో బయటకు పోవాలని అన్నారు. మునిసిపల్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలంటే మనకు నిబంధనలపై సంపూర్ణ పట్టు ఉండాలన్నారు. నోడల్ అధికారులు వారికి కేటాయించిన విధులు సమర్థవంతంగా చేపట్టాలన్నారు. ఆర్వో లు ఎన్నికల సమయంలో మేజిస్టీరియల్ అధికారాలు కలిగి ఉంటారన్నారు. నామినేషన్ల స్వీకరణ, స్క్రూటిని, గుర్తుల కేటాయింపు, బ్యాలెట్ పేపర్ ముద్రణ తదితర ఎన్నికల సంబంధ విధులన్నీ అత్యంత జాగ్రత్తతో చేపట్టాలన్నారు. రిజర్వ్ ఉన్న అధికారులు కూడా రిపోర్ట్ చేయాలని అన్నారు. ఆర్వో హ్యాండ్ బుక్ ను పూర్తిగా అవగాహన చేసుకోవాలని, అందులోని నియమ నిబంధనలను తూ. చ. తప్పకుండా పాటించాలని అన్నారు. ఎన్నికల ప్రక్రియలో చిన్న తప్పుకు ఆస్కారం ఇవ్వొద్దని, ఒక్క చిన్న తప్పు జరిగిన ఎన్నిక అంత ఫెయిల్ అయ్యే ఆస్కారం వుంటుందని, ఎన్నికలు జీరో తప్పులతో, నూటికి నూరు శాతం సమర్థవంతంగా నిర్వర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సిఇఓ దీక్షా రైనా, జిల్లా స్థాయి శిక్షకులు శైలేందర్, నోడల్ అధికారులు, ఆర్ఓ లు, సహాయ ఆర్ఓ లు తదితరులు పాల్గొన్నారు.

# నాయుడుపాలెంలో పశు ఆరోగ్య శిబిరం.






**పరవాడ, సికె న్యూస్ ప్రతినిధి జనవరి 23:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పశు సంవర్ధక శాఖ, ఆంధ్ర ప్రదేశ్ పశు గణాభివృద్ధి సంస్థ రాష్ట్రీయ గోకుల్ మిషన్ సింహాద్రి ఎన్టీపిసి వారి సౌజన్యంతో చేపట్టిన పశు ఆరోగ్య శిబిరం పశు ఆరోగ్యం గర్భకోశ నివారణా శిబిరం, పరవాడ మండలం, వాడచీపురుపల్లి పశువైద్య శాల పరిధి లోని నాయుడు పాలెం గ్రామంలో వాడచీపురుపల్లి పశువైద్యులు డా.సురేష్ కుమార్ పోతిరెడ్డి ఆధ్వర్యంలో పశు ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ పశు ఆరోగ్య శిబిరాన్ని పరవాడ పశు సంవర్ధక శాఖ సబ్ డివిజనల్ అసిస్టెంట్ డైరక్టర్ డాక్టర్ రామకృష్ణ కీర్తి ప్రారంభించి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి అనకాపల్లి జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డా.బి. రామమోహన రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రైతులు, పశుపోషకుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని సింహాద్రి ఎన్టీపిసి సిఎస్ఆర్ నిధులతో పశు ఆరోగ్య శిబిరం, ఆంధ్ర ప్రదేశ్ పశు గణాభివృద్ధి సంస్థ రాష్ట్రీయ గోకుల్ మిషన్ వారి సౌజన్యంతో గర్భకోశ వ్యాధుల నివారణ శిబిరం నిర్వహించారు. ఈ పశు ఆరోగ్య శిబిరాలలో పశువులకు ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించడంతో పాటు పశువులు సకాలంలో ఎదకు రాని పశువులకు వైద్యం అందిస్తారని డా.రామకృష్ణ కీర్తి తెలిపారు. అకాల మరణంతో జరిగే ఆర్థిక నష్టాన్ని నివారించేందుకు అత్యధిక సబ్సిడీతో పశు బీమా పథకాన్ని అమలు చేసేందుకు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం చర్యలు చేపట్టింది అని డా.బి. రామమోహన రావు పశు పోషకులకు ఈ పథకం గురించి సంపూర్ణంగా వివరించారు. ఈ నెల 19 వ తేదీ నుంచి 31 వరకు రాష్ట్ర వ్యాప్తంగా పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించి తద్వారా పశువులకు ఉచిత వైద్యసేవలు అందించ నున్నారని పశువులకు అనగా లేగదూడలకు, గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులు ఇస్తారని, అలాగే ఇతర అనారోగ్య సమస్యలకు ఈ శిబిరాలలో వైద్యం అందిస్తారని పాడిరైతులను ఉద్దేశిస్తూ చెప్పారు. లేగ దూడలు, గొర్రెలు, మేకలు, కోళ్లలో పరాన్నజీవుల నియంత్రణకు నట్టల నివారణ మందులు, అంటువ్యాధుల నుండి రక్షణకు వ్యాధి నిరోధక టీకాలు, సకాలంలో ఎదకు రాని పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్సలు, గర్భ ధారణ, పాల ఉత్పత్తి, పోషణ, పశువుల సంరక్షణ, పోషకాహారం పై అవగాహన కల్పించారు. తద్వారా పశువుల ఆరోగ్యం మెరుగుపడి పాల దిగుబడి, ఎదుగుదల ఉత్పాదకత పెరగనున్నాయి అని వివరించారు. ఎన్టీపీసీ ప్రతినిధులు కె. ప్రకాశ రావు, శివం ప్రతాప్ సింగ్ ఇలాంటి ఆరోగ్య శిబిరాలను మండలం అన్ని గ్రామాలలో నిర్వహించాలని ఎన్టీపీసీ కూడా ఇందుకు ముందుంటుంది అని డా.రామకృష్ణ కీర్తి అన్నారు.

పశు ఆరోగ్య శిబిరాల ద్వారా పశుబీమా పథకం పై రైతులకు అవగాహన కల్పించనున్నామని డాక్టర్ రామకృష్ణ కీర్తి పేర్కొన్నారు. ఆవులు, గేదెలు, గొర్రెలు, మేకలు, పందులకు పశు బీమా వర్తిస్తుంది. వాటి అకాల మరణం వలన పశు పోషకులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆ నష్టాన్ని భర్తీ చేయడానికి ఈ పశుబీమా పథకాన్ని ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చింది అని తెలిపారు. ఈ పథకం కింద బీమా ప్రీమియం పై 85 శాతం వరకూ ప్రభుత్వం రాయితీ ఇస్తుందని, రైతులు కేవలం 15 శాతం చెల్లిస్తే సరిపోతుంది. పశువు మరణించిన వెంటనే అవసర మైన ధ్రువీకరణ పూర్తయిన తరువాత బీమా పరిహారం నేరుగా రైతు బ్యాంకు ఖాతాలోకి జమ అవుతుంది అని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పశు ఆరోగ్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పరవాడ పశుసంవర్ధక శాఖ సబ్ డివిజనల్ అసిస్టెంట్ డైరక్టర్ డాక్టర్ రామకృష్ణ కీర్తి కోరారు. ఉచిత వైద్య పరీక్షలతో పాటు అదే సమయంలో పశు బీమా పథకంలో నమోదు చేసుకోవచ్చన్నారు. ఎన్టీపీసీ సిఎస్ఆర్ నిధుల ద్వారా ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన వాడ చీపురుపల్లి పశు వైద్యులు డా.సురేష్ కుమార్ పోతిరెడ్డి ని ఈ సందర్భంగా,డా. రామకృష్ణ కీర్తి, పాడి రైతులు అభినందించారు. పశువులు సకాలంలో ఎదకు రావడానికి మందులు, ఖనిజ మిశ్రమం ప్యాకెట్లు పాడి రైతులకు అందజేసారు. ఈ శిబిరంలో పశువైద్యులు డా.సురేష్ కుమార్ పోతిరెడ్డి, లంకెలపాలెం డా. అనూష మట్టే వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇలాంటి కార్యక్రమాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని డా.బి.రామమోహన రావు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ శ్రీరామమూర్తి, సర్పంచ్ వరలక్ష్మి, జనసేన నాయకుడు సన్నీ బాబు, పాడి రైతులు, 1962 పశు సంచార వాహనం(అంబులెన్స్) సిబ్బంది డా. ఖైరున్నీసా, నందిని, దివ్య కిరణ్, పశు సంవర్ధక శాఖ సహాయకులు నూకరత్నం, పద్మ,లక్ష్మణ్, భాస్కర్,శ్రీనివాస్, గోపాలమిత్ర శ్రీను, మురళి, వాసు, పశు వైద్య శిబిరంలో పాల్గొన్నారు.

## ప్రతి మహిళ ఇందిరా డైరీ ద్వారా అభివృద్ధి చెందాలి.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**ప్రొద్దుటూరు గ్రామంలో ఇందిరా డైరీ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా ప్రొద్దుటూరు గ్రామ సర్పంచ్ శ్రీ మొగిలి కృష్ణయ్య ప్రొద్దుటూరు గ్రామ ఉపసర్పంచ్ శ్రీ గుర్రం చిట్టి ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు గ్రామానికి మంజూరైన ఇందిరా డైరీ షెడ్లకు లబ్ధిదారుల ఇంటి వద్ద ముగ్గు పోస్తున్న దృశ్యం ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు గ్రామ మాజీ ఉపసర్పంచ్ శ్రీ తుళ్లూరు అచ్చయ్య గ్రామ ఏడవ వార్డు మెంబర్ శ్రీ గొర్రె ముచ్చు జాన్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## వనపర్తి జిల్లా లేబర్ ఆఫీసును మర్యాదపూర్వకంగా కలిసిన వనపర్తి జిల్లా:- ఐ హెచ్ ఆర్ సి ప్రెసిడెంట్ తరుణ్



**వనపర్తి జనవరి/ 23 (సి కే న్యూస్ )** వనపర్తి జిల్లా కలెక్టరేట్లో లేబర్ ఆఫీస్ అధికారి నూతనంగా చార్జ్ సీట్ తీసుకున్న సందర్భంగా లేబర్ ఆఫీసర్ చుక్క ప్రవీణ్ కుమార్ కి వనపర్తి జిల్లా ఐ హెచ్ ఆర్ సి, అధ్యక్షుడు తరుణ్, మర్యాదపూర్వకంగా కలిసి భవన కార్మికులకు మరెన్నో సేవలందించాలని కోరుతూ స్వాగతం పలుకుతు, చిన్ని సత్కారం చేయడం జరిగింది.

## రంజాన్ మాసంలో చేపట్టవలసిన ఏర్పాట్లపై నేడు సమావేశం...

## జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి మహమ్మద్ ముజాహిద్

జిల్లాలోని ముస్లిం మత పెద్దలు, మస్జిద్ కమిటీ సదర్లు, మైనారిటీ నాయకులు తప్పనిసరిగా హాజరు కావాలి

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జనవరి -24:**రాబోయే పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా జిల్లాలో చేపట్టవలసిన ఏర్పాట్లపై చర్చించుటకు వీలుగా నేడు (జనవరి 24) శనివారం ఉదయం 10.30 గంటలకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో ముస్లిం మత పెద్దలతో సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి మహమ్మద్ ముజాహిద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ సమావేశానికి జిల్లాలోని అన్ని ముస్లిం మత పెద్దలు, మస్జిద్ కమిటీ సదర్లు ( ప్రెసిడెంటు / సెక్రటరీ ), మైనారిటీ నాయకులు తప్పనిసరిగా హాజరై రంజాన్ మాస ఏర్పాట్లపై సూచనలు అందించాలని ముజాహిద్ ఆ ప్రకటనలో కోరారు.

## అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కొండమల్లేపల్లి శాఖ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ గారి 129వ జయంతి వేడుకలు.




**సీకే న్యూస్ నల్గొండ జిల్లా ప్రతినిధి :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కొండమల్లేపల్లి శాఖ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ గారి 129వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ కొండమల్లేపల్లి నగర కార్యదర్శి పర్వతం దినేష్ మాట్లాడుతూ...నేతాజీ సుభాష్ చంద్రబోస్ చెప్పినట్లుగా నాకు రక్తం ఇవ్వండి...మీకు స్వాతంత్ర్యం ఇస్తాను..అనే మాటలు కేవలం నినాదాలు కాదు అవి త్యాగానికి,దేశభక్తికి ప్రతీక అని వారన్నారు.నేటి భారత యువత వారిని ఆదర్శంగా తీసుకొని. జాతీయ పునర్నిర్మానంలో భాగ్యస్వామ్యం కావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నగర గర్ల్స్ కన్వీనర్ సుస్మిత నగర సంయుక్త కార్యదర్శి కుమార్, హేమంత్,చరణ్,చిరు తదితరులు పాల్గొన్నారు.

## నారా లోకేష్ జన్మదిన వేడుకల్లో దొడ్డి




**మునగపాక సికె న్యూస్ ప్రతినిధి జనవరి 23:** మండలం తెలుగుదేశం పార్టీ క్యాంప్ ఆఫీస్ లో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి. రాష్ట్ర మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకల్లో భాగంగా మునగపాక గవర్నమెంట్ హాస్పిటల్ లో రోగులకు రొట్టెలు, పళ్ళు పంపిణీ చేసి, అనంతరం కేక్ కట్ చేసి నారా లోకేష్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దొడ్డి శ్రీనివాసరావు, దాడి ముసలి నాయుడు, మొల్లేటి సత్యనారాయణ, కాండ్రేగుల నాయుడు, ఎల్లేటి మాధవ్, మొల్లి వెంకీ నాయుడు, కర్రీ ఉస్తేల్ నాయుడు, కాండ్రేగుల నాగేంద్ర, కాయల శ్రీనివాసరావు, పోలవరం శెట్టి మురళీకృష్ణ, మల్ల రాజేష్, ఇళ్ల రాజు, కొయ్య రవణ, కర్రీ రాజు, ఆడారి భాస్కర,రావు, ఎల్లపు శ్రావణ్, ఆడారు ప్రసాద్, పల్లా సన్యాసిరావు, కోయిలాడ పరుశు రాం, పోలమర్శెట్టి నవీన్, పోలవరశెట్టి నాగు, గోసాల గోవింద్, సూరిశెట్టి రాము, బద్ది రామలోకేష్, పిల్లి అప్పారావు, మొల్లేటి బోగేష్, కొయ్య చక్రం, ముళ్ళు సంతోష్, కాకర రాజు, దొడ్డి వీర వెంకటరావు, మల్ల అప్పలనాయుడు, పదోతరి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



ఫాతిమా సనా షేక్ ఉల్లాసభరితమైన ఫోటోను పంచుకున్నారు

# వెంకీ.. రిస్క్ లేకుండా ఆడుతూ పాడుతూ...

టాలీవుడ్‌లో ఇప్పుడు ఎక్కడ చూసినా పాన్ ఇండియా గోల, వందల కోట్ల బడ్జెట్ టెన్షన్లు, ఒళ్లు హూనం చేసుకునే యాక్షన్ సీక్వెన్స్‌ల హడావుడే కనిపిస్తోంది. కానీ వీటన్నింటికీ దూరంగా, తనదైన శైలిలో కూల్‌గా ఉంటూ బాక్సాఫీస్ దగ్గర హిట్లు కొట్టడం ఒక్క విక్టరీ వెంకటేష్‌కే సాధ్యం. గతేడాది 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో సాలిడ్ బ్లాక్ బస్టర్ అందుకున్న వెంకీ, 2026 లైనప్‌ను కూడా చాలా పక్కాగా, ఎక్కడా రిస్క్ లేకుండా ఆడుతూ పాడుతూ ప్లాన్ చేసుకున్నారు.ప్రస్తుతం త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో చేస్తున్న 'ఆదర్శ కుటుంబం' షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ సినిమా లైనప్ చూస్తేనే మనకు ఒకటి అర్థమవుతుంది.. వెంకీ పెద్దగా కష్టపడిపోయే ప్రయోగాలు చేయడం లేదు. తనకు బాగా కలిసొచ్చిన ఫ్యామిలీ మ్యాన్ ఇమేజ్‌నే నమ్ముకుని, బాడీ లాంగ్వేజ్‌కు సెట్ అయ్యే క్యారెక్టర్లే ఎంచుకుంటున్నారు. ఇది నిర్మాతలకు కూడా పెద్ద ప్లస్. ఎందుకంటే త్రివిక్రమ్ వెంకీ కాంబినేషన్ అంటే మినిమం గ్యారెంటీ బిజినెస్ ఉంటుంది, సినిమాకు యావరేజ్ టాక్ వచ్చినా ఈజీగా సేఫ్ జోన్‌లోకి వెళ్ళిపోతుంది.దీని తర్వాత అనిల్ రావిపూడితో ఒక ప్రాజెక్ట్ లైన్లో ఉంది. ఇది 'సంక్రాంతికి వస్తున్నాం' సీక్వెల్ అయినా లేదా మరో కొత్త కథ అయినా.. అది పక్కా ఎంటర్టైనర్ అనే క్లారిటీ ఉంది. అనిల్ రావిపూడితో పని చేయడం అంటే షూటింగ్‌ను పిక్నిక్‌లా ఎంజాయ్ చేయడమే. యాక్షన్ బ్లాక్స్ కోసం నెలల తరబడి కష్టపడాల్సిన అవసరం లేదు, కేవలం తన టైమింగ్‌తో మేజిక్ చేస్తే చాలు. అందుకే ఈ కాంబినేషన్‌ను కూడా వెంకీ ఒక సేఫ్ బెట్ లాగే చూస్తున్నారు.ఇక అందరూ ఎంతో ఈగర్‌గా వెయిట్ చేస్తున్న 'దృశ్యం 3' పై కూడా సురేష్ బాబు క్లారిటీ ఇచ్చేశారు.



అక్టోబర్‌లో ఈ సినిమా షూటింగ్ ప్రారంభమయ్యే అవకాశం ఉంది. ఇది థ్రిల్లర్ అయినప్పటికీ, షూటింగ్ పరంగా వెంకీకి పెద్దగా ఫిజికల్ స్ట్రెయిన్ ఉండదు. పైగా ఆల్రెడీ రెండు పార్టులు సూపర్ హిట్ అయ్యాయి కాబట్టి, మూడో పార్ట్‌కు ఓపెనింగ్స్ పరంగా అస్సలు టెన్షన్ ఉండదు. ఇలా ఒకదాని వెనుక ఒకటి కాంబినేషన్స్ మరియు సీక్వెల్స్‌తో వెంకీ తన మార్కెట్‌ను చాలా సేఫ్‌గా హ్యాండిల్ చేస్తున్నారు.వెంకటేష్ లైనప్ చూస్తుంటే ఒక విషయం స్పష్టంగా తెలుస్తోంది.. ఆయన ప్రయోగాలు చేసి ఆడియన్స్‌ను మెప్పించాలనే హడావుడిలో లేరు. తనకు ఏది సూట్ అవుతుందో, ప్రేక్షకులు తన నుండి ఏం కోరుకుంటున్నారో అది మాత్రమే ఇస్తున్నారు. అందుకే షూటింగ్స్ కూడా చాలా స్మూత్‌గా, టెన్షన్ లేకుండా జరిగిపోతున్నాయి. హీరోలందరూ హై వోల్టేజ్ యాక్షన్ అంటూ రిస్క్ చేస్తుంటే, వెంకీ మాత్రం ప్రశాంతంగా తన పని తాను చేసుకుంటూ బాక్సాఫీస్ దగ్గర లాభాలు చూస్తున్నారు.

కావ్య థాపర్ టాలీవుడ్ & కోలీవుడ్ గ్లామర్ క్వీన్



# మహేష్ బిజినెస్ స్కెచ్ అదుర్స్!



మల్టీప్లెక్స్ చైన్‌ని విస్తరిస్తున్న సూపర్‌స్టార్ మహేష్ బిజినెస్ స్కెచ్ అదుర్స్ అంటున్నారు ఫ్యాన్స్. ఓ పక్క సినిమాలు చేస్తూనే మరో పక్క మల్టీప్లెక్స్ బిజినెస్‌ని మహేష్ పరుగులు పెట్టిస్తున్నారు. ఏషియన్ ఫిలింస్ అధినేత సునీల్ నారంగ్‌తో కలిసి ఏఎంబీ బ్రాండ్‌ని క్రియేట్ చేసిన ఆయన దీనిని దేశ వ్యాప్తంగా విస్తరించే ప్లాన్‌ని అమలు చేసే పనిలో ఉన్నాడు. స్టార్ హీరోలు అల్లు అర్జున్, విజయ్ దేవరకొండ, రవితేజ ఒక్కో మల్టీప్లెక్స్ థియేటర్లతో సరిపెట్టుకుంటే మహేస్ మాత్రం భారీ చైన్ సిస్టమ్‌ని క్రియేట్ చేయబోతున్నాడు.౦

తొలి ప్రయత్నంగా హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఏరియాలో ఏఎంబీ సినిమాలు పేరుతో తొలి మల్టీప్లెక్స్‌ని ప్రారంభించారు. ప్రస్తుతం అది ఐటీ కారిడార్‌కు అత్యంత సమీపంలో ఉండటం, లగ్జరీ జనావాసాల మధ్య ఉండటంతో దీనికి ప్రేక్షకుల తాకిడి విపరీతంగా ఉంటోంది. ఎంటర్‌టైన్‌మెంట్‌తో పాటు ఇక్కడ పలు బ్రాండ్‌లకు సంబంధించిన రెస్టారెంట్స్, క్లాతింగ్ షోరూమ్స్ వంటి వివిధ మినీ షోరూమ్స్ ఉండటంతో వీకెండ్స్‌లో ప్రేక్షకులు అధిక సంఖ్యలో ఇక్కడికి విచ్చేస్తున్నారు. దీంతో సిటీలో మరిన్ని మల్టీప్లెక్స్‌లకు శ్రీకారం చుట్టాలని ప్లాన్ చేసిన మహేష్ ఇప్పటికే హకీంపేట్, ,ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లలో రెండు థియేటర్లని మొదలు పెట్టాడు. ప్రస్తుతం కన్‌స్ట్రక్షన్ దశలో ఉన్న ఈ మల్టీప్లెక్స్ థియేటర్స్ త్వరలోనే ప్రారంభం కానున్నాయి. సిటీలో మరిన్ని మల్టీప్లెక్స్‌లని సునీల్ నారంగ్‌తో కలిసి ప్లాన్ చేస్తున్న మహేష్ బెంగళూరులోనూ కపాలి థియేటర్ ప్రాంగణంలో ఏఎంబీ సినిమాస్ కపాలి థియేటర్ ని జనవరి 16న లాంఛనంగా ప్రారంభించిన విషం తెలిసిందే. ఇదే తరమాలో చెన్నైలోనూ భారీ స్థాయిలో మల్టీప్లెక్స్‌లకు శ్రీకారం చుట్టబోతున్నారట. దానితో పాటు గోవాకు కూడా తన మల్టీప్లెక్స్ థియేటర్ల చైన్‌ని విస్తరించే పనిలో ఉన్నట్టుగా టాలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి. 3డీ స్క్రీన్స్, డాల్బీ అట్మాస్ సౌండ్ సిస్టమ్‌తో పాటు ఐమ్యాక్స్ టెక్నాలజీ థియేటర్లని కూడా అందుబాటులోకి తీసుకురానున్నారట. ఇదిలా ఉంటే మహేష్ ప్రస్తుతం జక్కన్న అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న భారీ పాన్ ఇండియా మూవీ -వారణాసి-లో నటిస్తున్నాడు. దీనికి సంబంధించిన షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతోంది. మరో ఏడు నెలలు పూర్తయితే షూటింగ్ మొత్తం పూర్తవుతుంది. మిగిలిందిక వీఎఫ్ ఎక్స్ వర్క్.. దానికి ఎక్కువ టైమ్ పడుతుంది కాబట్టి ఈ భారీ పాన్ వరల్డ్ మూవీని 2027లో ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నట్టుగా టీమ్ ప్రకటించింది. అయితే సినిమా రిలీజ్ వాయిదా పడే అవకాశం ఉందని వార్తలు వస్తున్న నేపథ్యంలో టీమ్ క్లారిటీ ఇచ్చింది. 2027లో పక్కాగా వస్తామని ఫుల్ క్లారిటీ ఇచ్చేసింది. అయితే మార్చిలో వచ్చే అవకాశాలు ఉన్నాయని కొంత మంది అంటుంటే ఏప్రిల్ ఫస్ట్ వీక్‌లో వచ్చే అవకాశాలు ఉన్నాయని మరికొంత మంది అంటున్నారు.